విలేకరులు కావలెను
కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 9700370499
సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు

విజయ సారథి
RNI / APTEL/2015/64956
తెలుగు దినపత్రిక

టీవీ రిపోర్టర్లు కావలెను
A.P VISION TV
రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం|| సెల్ నెం: 9700370499
యండి. పి.వెంకటేశ్వర్లు

చీఫ్ఎడిటర్: పేరపోగు వెంకటేశ్వర్లు బుధవారం 01-10-2025 సంపుటి: 11 సంచిక: 231 పేజీలు: 8 వెల: రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.

# ఎయిర్‌బస్ బోర్డుతో మంత్రి లోకేశ్ కీలక భేటీ...



ఢిల్లీ: రాజధాని పర్యటనలో భాగంగా మంత్రి నారా లోకేశ్, ఎయిర్‌బస్ బోర్డుతో కీలక భేటీ అయ్యారు. ఎయిర్‌బస్‌కు ఏపీ గోల్డ్ స్టాండర్డ్ వేదికని వారికి తెలిపారు. ఏపీలో ఏరోస్పేస్ తయారీ కేంద్రానికి మంత్రి లోకేశ్ ప్రతిపాదన చేశారు. ఏపీలో వేగవంతమైన అనుమతులు, సింగిల్ విండో ఫెసిలిటేషన్‌కు ఆయన హామీ ఇచ్చారు. రెడీ ఇండస్ట్రియల్ ల్యాండ్, ప్లగ్ అండ్ ప్లే సౌకర్యాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన వివరించారు. నైపుణ్యంతో కూడిన టాలెంట్, స్కిల్లింగ్‌లో భాగస్వామ్యాలు కావాలని లోకేశ్ పేర్కొన్నారు.మేకిన్ ఇండియా ఆమలుకు తొలిసారి ఢిల్లీలో ఎయిర్‌బస్ బోర్డుతో సమావేశం అయినట్లు లోకేశ్ తెలిపారు. ఏపీకి రావాలని ఎయిర్‌బస్ ప్రతినిధులను ఆహ్వానం పలికినట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక అవసరాలకు అనువైన భూమి ఏపీలో ఉందని స్పష్టం చేశారు. ప్రొగ్రెసివ్ ఏరోస్పేస్ పాలసీ, ప్రోత్సాహకాలు ఉంటాయని వివరించారు. మల్టీపుల్ ఏరోస్పేస్ కారిడార్, పోర్టులతో అనుసంధానంపై బోర్డు సభ్యులకు లోకేశ్ వివరణ ఇచ్చారు. ప్రఖ్యాత కంపెనీ ఎయిర్ బస్ కోసం ఏపీ ముందడుగు వేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో పెట్టుబడులే లక్ష్యంగా పర్యటన కొనసాగుతోందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేశ్ వివరణకు ఎయిర్‌బస్ బోర్డు సభ్యులు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ చర్చలు సఫలం అయితే.. త్వరలో భారత్‌కు ఏరోస్పేస్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ మారుతుంది.

# ఢిల్లీలో బిజీబిజీగా చంద్రబాబు..

## కేంద్రమంత్రులతో వరుస భేటీలు

ఢిల్లీ: రాజధానిలో ఏపీ సీఎం చంద్రబాబు నాయకుడి పర్యటన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఆయన కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌తో భేటీ అయ్యారు. పూర్వోదయ పథకం కింద ఏపీకి ఆర్థికసాయం కోరారు. పూర్వోదయ నిధులతో ఏపీలోని పలు ప్రాంతాల అభివృద్ధి కోసం.. ప్రణాళికలు రూపొందించినట్లు నిర్మలా సీతారామన్‌కు తెలిపారు. అలాగే.. అమరావతి, పోలవరం ప్రాజెక్టుల..పెండింగ్ నిధులు విడుదల చేయాలని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని అభ్యర్థించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో కీలకమని ఆయన నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం.. ఇవాళ సాయంత్రం కేంద్ర హోమంత్రి అమిత్ షాను సీఎం చంద్రబాబు కలవనున్నారు. కష్టమైన పరిస్థితుల్లో ఏపీకి అండగా నిలుస్తునందుకు కేంద్ర ప్రభుత్వానికి సీఎం ధన్యవాదాలు తెలపనున్నారు. గత ప్రభుత్వం ద్వారా ధ్వంసమైన ఆర్థిక వ్యవస్థకు కేంద్రం సహకారం అందించాలని కోరుతారు.అయితే ఇప్పటికీ ఆర్థిక వనరుల



పరంగా తీవ్రమైన కొరతను ఎదుర్కోంటున్న రాష్ట్రానికి కేంద్రం నుంచి మరింత సహకారం అవసరమనే విషయాన్ని సీఎం ప్రత్యేకంగా అమిత్ షా దృష్టికి తీసుకెళ్లనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు. విభజన వల్ల ఏపీ ఎదుర్కొన్న ఆర్థిక నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని నిధుల కేటాయింపులు చేసేలా చూడాల్సిందిగా అమిత్ షాను సీఎం చంద్రబాబు అభ్యర్థించనున్నట్లు సమాచారం.

# మత్స్యకారులకు మంత్రి అచ్చెన్న కీలక సూచన

అమరావతి, సెప్టెంబర్ 30: చేపల వేట సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీలంక నావికా దళం విడుదల చేసిన ఏపీకి చెందిన నలుగురు మత్స్యకారులు మంగళవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు కలిశారు. తమ విడుదల కోసం ప్రభుత్వం చేసిన కృషి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీలంక నుంచి ఈ మత్స్యకారులు.. కాకినాడ స్వస్థలం చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసి.. ఆనందం వ్యక్తం చేశారు. తమ విడుదలకు సహాయ సహకారాలు అందించిన మంత్రి అచ్చెన్నాయుడికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..** కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు.. ఈ ఏడాది ఆగస్టు మాసం ప్రారంభంలో వ్యాపార నిమిత్తం తమిళనాడులోని నాగపట్టణం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు.. శ్రీలంక ప్రాదేశిక సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. దీంతో వారిని శ్రీలంక నావిక దళ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ అంశాన్ని మత్స్యకారుల కుటుంబ సభ్యులు.. రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నేత సానా సతీష్ ద్వారా వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు.

# కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు..

## ఏపీ ప్రభుత్వం గుడ్ న్యూస్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరనుంది. ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# టెంపుల్స్ బదులు టాయిలెట్స్ కట్టమంటారా...

## షర్మిలపై మంత్రి ఆనం ఫైర్

నెల్లూరు, సెప్టెంబర్ 30: గడిచిన ఐదేళ్లలో దేవాదాయశాఖ ఎక్కడ ఉందో అర్థం కాలేదని.. భగవంతుడికి భద్రత లేకుండా పాలన సాగిందని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. అంతర్వేదిలో రథం కాల్చివేశారని.. నాయుడుపేటలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. అనేక దుర్మార్గాలు చేశారని... సనాతన ధర్మాన్ని మంట కలిపారని విమర్శించారు. ప్రస్తుతం అందరూ పవిత్రంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ పరిరక్షణ కోసం కంకణం కట్టుకుని పని చేస్తున్నామన్నారు. విజయవాడ దుర్గా ఆలయంలో దేదీప్యంగా పూజలు జరుగుతున్నాయని.. భక్తులకు వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.వేదాన్ని రక్షించుకోవాలని, నేర్చుకున్న వారికి వేతనం ఇస్తున్నామని తెలిపారు. పాలకవర్గం, అధికారులు.. ఆగమ పండితుల ఆదేశాల మేరకే పని చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పూజలు లేని ఆలయాలను దూపదీప నైవేద్యం పథకం కింద పరిరక్షిస్తున్నామని తెలిపారు. భగవన్ నామస్మరణ కోసం ఆలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాదాయశాఖను ప్రక్షాళన చేస్తున్నామని... 476 ఆలయాలకు పాలకవర్గం ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు.

# రాగల 3 గంటల్లో ఏపీలో పలుచోట్ల భారీ వర్షాలు..

## విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరిక

విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో రాగల మూడు గంటల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.రాగల 3 గంటల్లో విజయనగరం, విశాఖ, అల్లూరి, అనకాపల్లి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ నేపథ్యంలోనే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ హెచ్చరించారు. అవసరం అయితేనే తప్ప బయటకు రావద్దని అన్నారు. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**రాబోయే 4 రోజుల పాటు వర్షాలు..**

రాబోయే నాలుగు రోజులు ఆంధ్రప్రదేశ్‌లోని పలు చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర కోస్తా, బంగాళాఖాతాన్ని ఆనుకుని ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దీని ప్రభావంతో ఉత్తర కోస్తాలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని వెల్లడించింది. భారత వాతావరణ శాఖ చెబుతున్న దాని ప్రకారం.. ఉత్తర అండమాన్ పరిసర ప్రాంతాలలో ఈరోజు (మంగళవారం) ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుంది.1వ తేదీ నాటికి అది మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనంగా మారుతుంది. 2వ తేదీ నాటికి పశ్చిమ మధ్య, వాయువ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించి వాయుగుండంగా మారుతుంది. 3వ తేదీ నాటికి దక్షిణ ఒరిస్సా, ఉత్తర కోస్తా జిల్లాల మధ్య తీరం దాటే అవకాశం ఉంది. అల్లూరి, పార్వతీపురం, కాకినాడ, యానం, ఈస్ట్, వెస్ట్ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలలో రాబోయే 24 గంటల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉంది.



# సీఎం చంద్రబాబుపై కేంద్ర మంత్రి పీయూష్ ప్రశంసలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ ప్రశంసల వర్షం కురిపించారు. చంద్రబాబు తమ పెద్దన్న అని.. ఆయన సంస్కరణలకు రూపశిల్పి (ఆర్కిటెక్ట్) అని అభివర్ణించారు. మంగళవారం న్యూఢిల్లీలో జరిగిన సీఐఐ సదస్సులో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ప్రసంగించారు. ఐ.టి రంగంలో సీఎం చంద్రబాబు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. విశాఖపట్నం వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏడో సారి భాగస్వామ్య సదస్సు నిర్వహించబోతున్నారని వివరించారు.విశాఖపట్నం మంచి అందమైన నగరం అని గుర్తు చేశారు. పెట్టుబడులు పెట్టేందుకు ఈ నగరం విశాఖపట్నం అనువైనదని ఈ సందర్భంగా పీయూష్ గోయల్ తెలిపారు. మనందరి మంచి భవిష్యత్తు కోసమే ఈ భాగస్వామ్యం సదస్సు అని చెప్పారు. ఈ రోజు దుర్గాష్టమి అని.. "చెడుపై మంచి విజయం' సాధించిన రోజు అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జి.ఎస్.టి సంస్కరణలతో వినియోగదారులకు మంచి ప్రోత్సాహం కలిగిస్తుందని ఆయన ఆకాంక్షించారు. వసుధైక కుటుంబం అనే స్ఫూర్తితో భారత్ నిర్ణయాలు తీసుకుంటోందని పీయూష్ గోయల్ వెల్లడించారు.రాజధాని అమరావతి నిర్మాణమే కాకుండా.. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంలో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా అక్టోబర్ 17వ తేదీన విశాఖపట్నం వేదికగా సీఐఐ భాగస్వామ్య సదస్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. ఈ సదస్సుకు దేశ విదేశీ ప్రతినిధులే హాజరుకానున్నారు.మరోవైపు ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబుతోపాటు ఏపీ విద్య శాఖ మంత్రి నారా లోకేశ్.. ఈ సదస్సుకు హాజరు కావాలంటూ కేంద్రమంత్రులతోపాటు పలువురు



పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలోని పలువురు మంత్రులు, ఉన్నతాధికారుల ప్రతినిధి బృందం ఇటీవల సింగపూర్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా ఆ దేశంలోని ప్రభుత్వాధినేతలతోపాటు పారిశ్రామికవేత్తలతో సైతం సమావేశం నిర్వహించారు. వీరిని సైతం ఈ సదస్సుకు ఆహ్వానించిన విషయం విదితమే.అలాగే ప్రస్తుతం ఏపీ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి.నారాయణతోపాటు సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, ఆర్ అండ్ బీ కమిషనర్ ఎం.టి. కృష్ణబాబు ప్రతినిధుల బృందం ప్రస్తుతం దక్షిణ కొరియాలో పర్యటిస్తుంది. ఆ క్రమంలో ఆ దేశ నేతలతోపాటు పారిశ్రామికవేత్తలతో సైతం ఈ ప్రతినిధి బృందం వరుసగా సమావేశం అవుతోంది. వీరిని సైతం విశాఖ వేదికగా హాజరుకావాలని కోరిన సంగతి తెలిసిందే. విశాఖ వేదికగా జరుగుతున్న సదస్సు ద్వారా ఏపీ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆశాభావం ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# సంపాదకీయం

బుధవారం 01-10-2025

## ఓ వైపు జాతీయ వాదం.. మరో వైపు విభజనవాదం

భారతదేశం ప్రస్తుతం రెండు వ్యతిరేక దిశల్లో పయనిస్తోంది. ఒకవైపు జాతీయవాద భావనలు బలపడుతుండగా, మరోవైపు విభజన శక్తులు కూడా ఊపందుకుంటున్నాయి. ఈ విరుద్ధతలు సమాజంలో ఉద్రిక్తతలను పెంచుతున్నాయి.దేశవ్యాప్తంగా జాతీయవాద భావనలు పటిష్టమవుతున్నాయి. విద్యా సంస్థల్లోనూ ఈ పోకడ స్పష్టంగా కనిపిస్తోంది. దక్షిణాది నుంచి ఉత్తరాది వరకు, ప్రముఖ యూనివర్శిటీల్లో జాతీయ భావనలతో కూడిన సంఘాలు విజయాలు సాధిస్తున్నాయి. ఇది కేవలం విద్యార్థి రాజకీయాలకే పరిమితం కాదు.. స్థానిక సంస్థల ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీలు మరియు పార్లమెంటరీ ఎన్నికల్లో కూడా జాతీయవాద పార్టీలు తమ ఆధిక్యతను నిరూపిస్తున్నాయి. అంతేకాకుండా, ధార్మిక జాగృతి ఒక ఉద్యమ రూపం దాలుస్తోంది. ఆలయ పర్యటనలు పెరుగుతున్నాయి, భక్తుల సంఖ్య గణనీయంగా వృద్ధి చెందుతోంది. ఈ ధోరణి సమాజంలో ఐక్యతను ప్రోత్సహిస్తుంది, కానీ దీనిని విచ్ఛిన్న శక్తులు దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. జాతీయవాదం బలపడటం దేశ ఐక్యతకు బలమిస్తుంది, అయితే ఇది అతివాద రూపాలు దాల్చకుండా చూడాలి.జాతీయవాదం పెరుగుతున్నప్పటికీ, దీనికి విరుద్ధంగా కులం, మతం ఆధారిత విభజనలు కూడా బలపడుతున్నాయి. రాష్ట్ర స్థాయి, జాతీయ ఎన్నికల్లో ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ద్వారా సమాజాన్ని చీల్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇది కేవలం రాజకీయాలకే పరిమితం కాదు.. సామాజిక స్థాయిలో కూడా విష సంస్కృతిని ప్రోత్సహిస్తోంది. అంతేకాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలు చిన్న పట్టణాలకు విస్తరిస్తున్నాయి. గతంలో పెద్ద నగరాలకే పరిమితమైన ఈ సమస్య, ఇప్పుడు గ్రామీణ మరియు చిన్న పట్టణాల్లోనూ వ్యాపిస్తోంది. వివిధ రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు డిజిటల్ మాధ్యమాల ద్వారా విధ్వంసకర చర్యలకు పాల్పడుతున్నట్లు బయటపడుతోంది. ఈ విభజనలు సమాజ ఐక్యతను బలహీనపరుస్తాయి. ఇవి దీర్ఘకాలిక సవాళ్లను సృష్టిస్తాయి.దేశంలో మత ఆధారిత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు పెరుగుతున్నాయి. ప్రముఖ నగరాల్లో విదేశీ భావనలతో కూడిన నినాదాలు, చిహ్నాలు కనిపిస్తున్నాయి, ఇది దేశీయ ఐక్యతకు హానికరం. కొన్ని న్యాయస్థానాల తీర్పులు ఇలాంటి చర్యలకు మార్గం సుగమం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఫలితంగా అల్లర్లు, హింసాత్మక సంఘటనలు పెరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లో ఈ సమస్యలు తీవ్రమవుతున్నాయి. మత సంబంధిత చిహ్నాలు నినాదాలు హింసకు దారితీస్తున్నాయి. స్థానిక సంస్కృతి, పండుగలపై అభ్యంతరాలు లేవనెత్తడం ద్వారా ప్రభుత్వాలు కూడా జోక్యం చేసుకోవాల్సి వస్తోంది. ఈ ధోరణి మత సామరస్యాన్ని దెబ్బతీస్తుంది.. సమాజంలో భయాందోళనలను పెంచుతుంది.ఈ విద్వేషాల వెనుక కొన్ని విచ్ఛిన్నకర గ్రూపులు, బయటి ప్రభావాలు ఉన్నట్లు కనిపిస్తోంది. పొరుగు దేశాల్లో రాజకీయ మార్పులు జరిగిన తరహాలో, భారతదేశంలో కూడా ఇలాంటి ప్రయత్నాలు జరుగుతున్నాయి. చిన్న గ్రూపులు స్థానిక స్థాయిలో ప్రభావం చూపుతూ, జాతీయ ఐక్యతను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నాయి. చారిత్రక ఘటనల సమయంలో కూడా ఇలాంటి నినాదాలు, చర్యలు కనిపిస్తున్నాయి, ఇది ఒక వ్యూహాత్మక ప్యాటర్న్‌ను సూచిస్తుంది. ఈ గ్రూపులు సమాజాన్ని విభజించడం ద్వారా దేశ స్థిరత్వాన్ని దెబ్బతీయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి ప్రభావాలు దీర్ఘకాలంలో దేశ భద్రతకు ముప్పు కలిగిస్తాయి.జాతీయవాదం, విచ్ఛిన్న శక్తుల మధ్య ఈ సంఘర్షణ దేశ భవిష్యత్తును ప్రభావితం చేస్తుంది. ఐక్యతను పటిష్టం చేస్తూ, విభజనలను అరికట్టడం అవసరం. లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించినప్పుడు స్థానికులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అయితే కొద్ది కాలంలోనే రాష్ట్ర హోదా కోసం డిమాండ్ ప్రారంభమైంది. ఇది సహజసిద్ధమైన స్థాని క హక్కుల పోరాటం కాకుండా, ప్రణాళికబద్ధమైన రాజకీయ తద్వారా అంతర్జాతీయ దష్టి ఆకర్షించాలనే ప్రయత్నం అని చెప్పవచ్చు. మెగసెసె అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చూ, ఈ ఉద్యమానికి ప్రధాన నాయకుడిగా ఎదిగారు. ఆయన నడిపిన సంస్థలకు లైసెన్స్ రద్దు కావడమే మొదటి ఘర్షణ. వాంగ్‌చూ తండ్రి కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి కావడం వలన ఆయన రాజకీయ నేపథ్యం కూడా దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశం. ఆయన సంస్థలకు ఇచ్చిన భూమి లీజు రద్దు తరువాత ఆయన క్రమంగా రాష్ట్ర హోదా ఉద్యమం మొదలు పెట్టారు. అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ? ఒక విద్యా, సాంస్కృతిక కార్యకర్త ఒక్కసారిగా ఎందుకు హింసాత్మక ఉద్యమానికి పూనుకుంటారు? సమాధానం ? ఒకవైపు వ్యక్తిగత నష్టం, మరోవైపు రాజకీయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న వ్యూహం.లడఖ్ ఉద్యమాన్ని కేవలం స్థానిక అసంతృప్తిగా చూడటం తేలికైన నిర్ణయమే అవుతుంది. వాంగ్‌చూ ప్రసంగాలు శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల తీరును పోలి ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇక అరెస్ట్ అయిన వారిలో కొందరు నేపాల్‌కు చెందినవారు కావడం కూడా ఈ వాదనను బలపరుస్తోంది. చిన్నచిన్న ప్రాంతాల్లో హింస చెలరేగించడం ద్వారా ప్రపంచ మీడియా అటెన్షన్ పొందాలన్న గ్లోబల్ ప్రొటెస్టు మోడల్ ఇక్కడ ప్రయోగించినట్లు కనిపిస్తోంది.ప్రభుత్వాలు, సమాజం, విద్యా సంస్థలు కలిసి ఈ సవాళ్లను ఎదుర్కోవాలి. విచ్ఛిన్నకర శక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే సమతుల్యమైన సమాజాన్ని నిర్మించవచ్చు. ఇది కేవలం రాజకీయ సమస్య కాదు..

# సోనమ్ కు అష్టదిగ్భంధనం

## 6న తేలనున్న ఫ్యూచర్

శ్రీనగర్, సెప్టెంబర్ 30, దేశంలో శాంతియుత వాతావరణం కోసం కేంద్ర ప్రయత్నిస్తుంటే.. చిన్నచిన్న ఉద్యోమాలతో దేశంలో అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొన్నటి వరకు మణిపూర్‌లో ఉద్యమం జరిగింది. తాజాగా లడఖ్‌లో అల్లర్లు అనూహ్యంగా ప్రారంభమైనప్పటికీ, వాటి వెనుక ఉన్న ప్రణాళిక విస్తృతమైనదే. దీనిని ఒక సడెన్ రెస్పాన్స్ ఉద్యమంగా కాకుండా, చాలా రోజులుగా క్రమంగా నడిపిస్తున్న వ్యూహాత్మక చర్యగా చూడాల్సింది. లడఖ్ ఉద్యమాన్ని కేవలం స్థానిక అసంతృప్తిగా చూడటం తేలికైన నిర్ణయమే అవుతుంది. వాంగ్‌చూ ప్రసంగాలు శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్‌లో జరిగిన అల్లర్ల తీరును పోలి ఉన్నాయని పరిశీలకులు చెబుతున్నారు. ఇక అరెస్ట్ అయిన వారిలో కొందరు నేపాల్‌కు చెందినవారు కావడం కూడా ఈ వాదనను బలపరుస్తోంది. చిన్నచిన్న ప్రాంతాల్లో హింస చెలరేగించడం ద్వారా ప్రపంచ మీడియా అటెన్షన్ పొందాలన్న గ్లోబల్ ప్రొటెస్టు మోడల్ ఇక్కడ ప్రయోగించినట్లు కనిపిస్తోంది.లడఖ్‌ను కేంద్రపాలిత ప్రాంతంగా ప్రకటించినప్పుడు స్థానికులు ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అయితే కొద్ది కాలంలోనే రాష్ట్ర హోదా కోసం డిమాండ్ ప్రారంభమైం ది. ఇది సహజసిద్ధమైన స్థాని క హక్కుల పోరాటం కాకుండా, ప్రణాళికబద్ధమైన రాజకీయ తద్వారా అంతర్జాతీయ దష్టి ఆకర్షించా లనే ప్రయత్నం అని చెప్పవచ్చు. మెగసెసె అవార్డు గ్రహీత సోనమ్ వాంగ్‌చూ, ఈ ఉద్యమానికి ప్రధాన నాయకుడిగా ఎదిగారు. ఆయన నడిపిన సంస్థలకు లైసెన్స్ రద్దు కావడమే మొదటి ఘర్షణ. వాంగ్‌చూ తండ్రి కాంగ్రెస్‌కు చెందిన మాజీ మంత్రి కావడం వలన ఆయన రాజకీయ నేపథ్యం కూడా దృష్టిలో ఉంచుకోవాల్సిన అంశం. ఆయన సంస్థలకు ఇచ్చిన భూమి లీజు రద్దు తరువాత ఆయన క్రమంగా రాష్ట్ర హోదా ఉద్యమం మొదలు పెట్టారు. అయితే ఇక్కడ ప్రశ్న ఏమిటంటే ? ఒక విద్యా, సాంస్కృతిక కార్యకర్త ఒక్కసారిగా ఎందుకు హింసాత్మక ఉద్యమానికి పూనుకుంటారు? సమాధానం ? ఒకవైపు వ్యక్తిగత నష్టం, మరోవైపు రాజకీయ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్న వ్యూహం.ఇంతకు ముందు భారతదేశంలోని పలు ప్రాంతాల్లో వివిధ కారణాల పేరుతో ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. మణిపూర్, మిజోరాంలో హింసా ఘటనలు. బత్తీపూర్ 'దీపాలు ఆర్పేయాలి' ఉద్యమం. 'సర్ రద్దు చేయాలి', 'ఐలవ్ మహ్మద్' వంటి తాత్కాలిక జాతీయ?మత సంబంధిత ఉద్యమాలు. పాలస్తీనా మద్దతు కోసం ఒక వర్గం చేసిన ప్రయత్నం. ఇవన్నీ ప్రభావం చూపడంలో విఫలమైన కారణంగా లడఖ్‌ను కొత్త వేదికగా ఎంచుకున్నారని అనిపిస్తుంది. చిన్న జనాభా (10 వేల వరకు) ఉన్న ప్రాంతంలో ఉద్యమం ప్రారంభించడం ద్వారా కేంద్రానికి కంట్రోల్ చేయడం కష్టమవుతుంది అనే లెక్కలతో ముందుకెళ్లారు.కేంద్రం ఈసారి రెండు ప్రధాన విధానాలను అనుసరించింది. నేరుగా వాంగ్‌చూ అరెస్టు చేయకుండా, ఆయన సంస్థల లైసెన్స్ రద్దు చేసి అడ్డుకోవడం. బయటివారి ప్రమేయాన్ని బహిర్గతం చేసి ఉద్యమం నిజాయితీపై ప్రశ్నలు లేవనెత్తడం. దీంతో మద్దతు కూడగట్టే ప్రయత్నం కొంతమేర బలహీనపడింది. అరెస్ట్ అయిన వారిలో స్థానికేతరులే ఉండటం ద్వారా ఉద్యమం స్థానిక సమస్య కాదని, బయటివారి ప్రేరేపణ అని కేంద్రం నిరూపించాలనుకుంది. అక్టోబర్ 6న జరగనున్న సమావేశం కీలక మలుపు కాగలదు. అంతర్గత అసంతృప్తి, బయటివారి మద్దతు కలగలిపి కొత్త వ్యూహాలతో ముందుకు వచ్చి పరిస్థితిని మరల అశాంతంగా మార్చే అవకాశం ఉంది.లడఖ్‌లోని ఈ ఉద్యమం స్థానిక అసహనం మాత్రమే కాదు, వ్యక్తిగత నష్టాలు, రాజకీయ మద్దతు, అంత ర్జాతీయ ప్రభావం అనే మూడు అంశాలు కలగలిపిన ఫలితం. చిన్న జనాభా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ

# ఎన్నికలు జరిగేనా..

హైదరాబాద్, సెప్టెంబర్ 30, ఒక అడుగు ముందుకు..రెండు అడుగులు వెనక్కు. ఏడాదిగా స్థానిక సమరం తెలంగాణలో హీటెక్కిస్తోంది. ఎప్పుడు రేపోమాపో ఎన్నికలన్నట్లుగానే డెవలప్‌మెంట్స్ కనిపిస్తూ వస్తున్నాయ్. కానీ ఈ సారి ఇంకా డిఫరెంట్ సినారియో ఉంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ..2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది.ఓ వైపు రిజర్వేషన్ల పెంపు అంశం కోర్టులో పెండింగ్‌లో ఉండగానే..ఇటు తెలంగాణ ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్..అదే రోజు నామినేషన్లు ప్రారంభమవుతాయని ఎస్ఈసీ తెలిపింది. అయితే ఇప్పటికే రిజర్వేషన్ల కోటా 50శాతం దాటడంపై హైకోర్టు హౌస్ మోషన్ పిటిషన్ దాఖలైంది. విచారణ జరిపిన హైకోర్టు..తదుపరి విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న కోర్టు ఇచ్చే ఆదేశాలే లోకల్ బాడీ ఎన్నికల ఉన్నట్లా..లేనట్లా అనేది తేల్చనుంది.రిజర్వేషన్లపై జీవో రద్దు చేయాలంటూ వేసిన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు..కావాలంటే ఎన్నికలను వాయిదా వేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉన్నప్పుడు జీవో ఎలా ఇస్తారు.? 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఉండకూడదన్న విషయం తెలియదా..? అంటూ ప్రశ్నించింది కోర్టు. ఈ సందర్భంగా గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన మూడు తీర్పులనూ హైకోర్టులో ప్రస్తావించారు పిటిషనర్ తరఫు న్యాయవాది.అయితే సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని కోర్టు ఆదేశించిందన్న విషయాన్ని లేవనెత్తారు అడ్వకేట్ జనరల్. దీంతో అవసరమైతే మరో 2, 3నెలల సమయం కోరుతూ అఫిడవిట్ వేసుకోవాలని సలహా ఇచ్చింది కోర్టు. అలాగే నోటిఫికేషన్ ఎప్పుడు ఇస్తారని ఈసీని హైకోర్టు అడగగా ఏ క్షణంలోనైనా నోటిఫికేషన్ ఇస్తామని ఈసీ చెప్పింది. ఒకవేళ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినా విచారిస్తామని స్పష్టం చేసింది న్యాయస్థానం. ఈ క్రమంలో అక్టోబర్ 8న హైకోర్టు ఇచ్చే ఆదేశాల మీదే లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణ ఆధారపడి ఉంటుంది.మహారాష్ట్ర ఎపిసోడ్‌ను గుర్తు చేస్తున్నారు లీగల్ ఎక్స్‌పర్ట్స్. మహారాష్ట్రలో అక్కడి ప్రభుత్వం..స్థానిక ఎన్నికల్లో 50శాతం లిమిట్‌ను దాటి..రిజర్వేషన్లు పెంచి..ఎన్నికలు వెళ్లింది.

### కోర్టు ఆదేశాలు కండిషన్స్ అప్లై మరాఠ సీన్ రిపీట్ అవ్వతుందా

ఎన్నికలు అయిపోయాయి. స్థానిక ఎన్నికల కూడా ఫలితాలు వచ్చాయి. ఆ తర్వాత ఆరు నెలలకు కోర్టు విచారణ చేపట్టి..ఎన్నికల్లో గెలిచిన వారి సభ్యత్వాలను కూడా రద్దు చేసింది. మళ్లీ రిజర్వేషన్ల కోటా 50శాతానికి లోబడి..ఎన్నికలు పెట్టాలని ఆదేశించింది.న్యాయస్థానం ఆర్డర్స్ ప్రకారం మహారాష్ట్రలో మళ్లీ స్థానిక ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 50శాతం రిజర్వేషన్ దాటొద్దన్న నిబంధనను అతిక్రమించడానికి వీల్లేదు. ఈ క్రమంలో తెలంగాణలో కూడా స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా ఇప్పట్లో సాధ్యం కాదన్న టాక్ వినిపిస్తోంది. ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే షెడ్యూల్ రిలీజ్ చేసింది కాబట్టి..ఎన్నికలు

ఆపొద్దు అనుకుంటే చట్టప్రకారం బీసీ రిజర్వేషన్లు ఇంప్లిమెంట్ కాకుండానే ఎలక్షన్స్ జరుగొచ్చు. ఒకవేళ బీసీ కోటా అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలంటే మాత్రం..లోకల్ బాడీ పోల్స్ మరోసారి వాయిదా పడటం ఖాయమని అంటున్నారు లీగల్ ఎక్స్‌పర్ట్స్.మరోవైపు ఇప్పటికే గ్రామాల్లో స్థానిక అలజడి స్టార్ట్ అయింది. పోటీ చేసే అభ్యర్థులు ఆల్రెడీ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. సరిగ్గా ఇదే టైమ్‌లో దసరా పండుగ కూడా వస్తుంది. దీంతో ఎన్నికల బరిలో నిలవాలనుకునే ఆశావహులు కూడా కోర్టు టెన్షన్ పెడుతోంది. ఎన్నికలు జరుగుతాయో..వాయిదా పడుతాయో తెల్వదు.ఎన్నికలు జరగవని ఖర్చు పెట్టకుండా ఉంటే వెనకబడిపోయే పరిస్థితి. ఒకవేళ ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు దసరా సందర్భంగా యాటలు, లిక్కర్ బాటిల్స్ ఇస్తే ఖర్చు తడిసిమోపెడు అవడం ఖాయం. తీరా అంత ఖర్చు పెట్టి హంగామా చేశాక ఎన్నికలు వాయిదా పడితే పరిస్థితి ఏంటని లోకల్ లీడర్లు కూడా ఆందోళనలో ఉన్నారట. ఈ నేపథ్యంలో అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు ఎలా ఉండబోతుందో..? స్థానిక పోరు ఉన్నట్లా.? లేనట్లా.? అనేది వారం రోజులు వెయిట్ చేయాల్సిందే.

# నిజాం సాగర్ భద్రత ఎంత..

నిజామాబాద్, సెప్టెంబర్ 30, కామారెడ్డి జిల్లాలోని అతి పురాతనమైన నిజాంసాగర్ ప్రాజెక్టు భద్రతపై నీలి మేఘాలు కమ్ముకుంటున్నాయి. 100 సంవత్సరాల క్రితం నిజాం కాలంలో నిర్మించిన నిజాంసాగర్ ప్రాజెక్టు కు సరియైన మరమ్మత్తులు లేని కారణంగా శిథిలావస్థకు చేరే పరిస్థితి దాపురించింది. ప్రాజెక్టుపై గుంతలు పడిన అధికారులు పట్టించుకోవడం లేదు. భారీ వర్షాలు కురవడంతో పాటు భారీ



వరద ప్రాజెక్టు లోకి వచ్చి చేరుతుండడంతో చిన్న చిన్న గుంతలు పెద్ద గుంతలుగా మారి ప్రాజెక్టు కట్ట పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నూతన ప్రాజెక్టుల నిర్మాణంపై ఉన్న శ్రద్ధ నిజాం కాలంలో నిర్మించిన 100 సంవత్సరాలు పూర్తయిన నిజాంసాగర్ ప్రాజెక్టును కాపాడుకోవడంలో అధికారులు, పాలకులకు భద్రతపై చిత్తశుద్ధి లేదనేది జగమెరిగిన సత్యం. గత నెల రోజుల నుండి నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తుండడంతో తరచూ వరద గేట్లు మోరాయిస్తున్నాయి. దానికి తోడు ప్రాజెక్టు కట్టపై ఉన్న రిటైనింగ్ వాల్ పక్కన రోడ్డుపై మోకాళ్ళోదు గుంతలు ఏర్పడడంతో ప్రాజెక్ట్ భద్రతపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మోకాలులోది గుంతలో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్న సంబంధిత అధికారులకు పట్టనట్లు కనిపిస్తోంది. పురాతన ప్రాజెక్టుపై చిన్నపాటి గుంతలు ఏర్పడ్డ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉన్న ఇవేమీ తమకు పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు. గతంలో నిజాంసాగర్ ప్రాజెక్టు పరిధిలో సిబ్బంది తక్కువ ఉండడంతో సరియైన మరమ్మత్తులు చేయలేదు.ఇప్పుడు గతంలో పనిచేసిన గ్రామ సేవకులను నీటిపారుదల శాఖ లో విధుల్లోకి తీసుకోవడంతో సరిపడా సిబ్బంది ఉన్నారు. సిబ్బంది ఉన్న తాత్కాలిక మరమ్మత్తు పనులు చేయడంలో ఇబ్బంది ఏమిటనేది అధికారులకే తెలియాలి. చిన్నపాటి మరమ్మత్తుల సైతం నిర్లక్ష్యం చేస్తూ పోతే పెద్ద ప్రమాదం ఏర్పడే అవకాశాలు లేకపోలేదు. ఇకనైనా నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి నిజాంసాగ ర్ ప్రాజెక్టుపై ఏర్పడిన గుంతలను పూడ్చి ప్రాజెక్టు భద్రతను కాపాడుతారో లేదో వేచి చూడాల్సిందే.

# సినిమాలపై 100 శాతం టారిఫ్


న్యూయార్క్ సెప్టెంబర్ 30, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికాలో షూటింగ్ జరగని అన్ని సినిమాలపై 100% టారిఫ్‌లు విధించనున్నట్టు ప్రకటించారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫారమ్‌లో ఈ ప్రకటన చేస్తూ, "మా సినిమా బిజినెస్‌ను ఇతర దేశాలు చిన్నపిల్లల చేతిలో చాక్లెట్‌ను దొంగిలించినట్లుగా తీసుకున్నాయని" విమర్శించారు. మే నెలలో మొదటిసారిగా ఈ ఆలోచనను ముందుగా ప్రస్తావించిన ట్రంప్, ఇప్పుడు దీన్ని అమలు చేస్తామని ధృవీకరించారు. ట్రంప్ తన పోస్ట్‌లో, "అమెరికా సినిమా పరిశ్రమ మరణిస్తోంది. ఇతర దేశాలు మా ఫిల్మ్‌మేకర్లు, స్టూడియోలను ట్యాక్స్ ఇన్సెంటివ్స్‌తో ఆకర్షిస్తున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, విదేశాల్లో షూటింగ్ జరుపుకున్న అన్ని సినిమాలపై 100% టారిఫ్ విధిస్తాను" అని పేర్కొన్నారు. మేలో మొదటిసారిగా ఈ ఆలోచనను ప్రస్తావించినప్పటికీ, ఇప్పుడు దీన్ని "నేషనల్ సెక్యూరిటీ థ్రెట్"గా పేర్కొని అమలు చేస్తామని చెప్పారు. మెల్ గిబ్సన్, సిల్వెస్టర్ స్టాలోన్, జాన్ వాయిట్ వంటి హాలీవుడ్ స్టార్లను "స్పెషల్ అంబాసిడర్లు"గా నియమించి, పరిశ్రమను "బిగ్గర్, బెటర్, స్ట్రాంగర్" చేస్తామని హామీ ఇచ్చారు. టారిఫ్‌లు వస్తువులపై మాత్రమే వర్తిస్తాయి, సర్వీసెస్‌పై కాదని ట్రంప్ నిర్ణయం కోర్టుల్లో నిలబడదని కొంత మంది అంటున్నారు. విదేశీ సినిమాలపై 100 శాతం టారిఫ్‌లు భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం అవకాశం ఉంది. యూఎస్ మార్కెట్ భారతీయ సినిమాలకు ముఖ్యమైన ఓవర్సీస్ ఆదాయ మూలం. సంవత్సరానికి సుమారు 100 మిలియన్ డాలర్లు కోల్పోయే ప్రమాదం ఉంది. ఈ టారిఫ్‌లు అమలైతే, యూఎస్ డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమా రైట్స్ కొనుగోలు చేయడానికి వెనుకాడతారు. ట్రంప్ ప్రకటన ప్రకారం, యూఎస్ బయట తయారైన అన్ని సినిమాలపై 100 శాతం టారిఫ్ విధిస్తారు. ఉదాహరణకు, ఒక భారతీయ సినిమా యూఎస్ డిస్ట్రిబ్యూటర్ రైట్స్‌ను 1 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేస్తే, అదనంగా 1 మిలియన్ డాలర్ల టారిఫ్ చెల్లించాలి. మొత్తం ఖర్చు 2 మిలియన్ డాలర్లు అవుతుంది. ఇది డిస్ట్రిబ్యూటర్లకు ఆర్థిక భారాన్ని కలిగిస్తుంది, ఫలితంగా టికెట్ ధరలు పెరిగి, ప్రేక్షకులు తగ్గవచ్చు. భారతీయ సినిమాలు యూఎస్‌లో ప్రవాసులు మార్కెట్‌పై ఆధారపడతాయి. ఈ మార్కెట్‌లో హిందీ సినిమాలు 40-60% ఓవర్సీస్ ఆదాయం, సౌత్ ఇండియన్ సినిమాలు 12-70% ఆదాయం పొందుతాయి.గత 10 సంవత్సరాల్లో భారతీయ సినిమాలు యూఎస్ బాక్సాఫీస్‌లో అద్భుత ప్రదర్శన చేశాయి. ఎఓఆఎ డేటా ప్రకారం, టాప్ 10 సినిమాలు మొత్తం 100 మిలియన్ డాలర్లకు పైగా సంపాదించాయి. ఈ టారిఫ్‌లు అమలైతే, ఇలాంటి హిట్‌లు దూరమవుతాయి. టారిఫ్‌లు అమలైతే, డిస్ట్రిబ్యూటర్లు భారతీయ సినిమాలు కొనుగోలు చేయడానికి ముందుకు రాకపోవచ్చని అంటున్నారు.

# ఇద్దరు పిల్లలు మించితే అనర్హతే

వరంగల్, సెప్టెంబర్ 30, తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నిలకు నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన అధికారి (ఎస్ఈసీ) రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించారు. రాష్ట్రంలో తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు రెండు దశల్లో జరగనుండగా.. ఆ తరువాత మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఐదు దశల్లో స్థానిక సంస్థల ఎన్నికలను ఎస్ఈసీ నిర్వహించనుంది.రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు, 12,733 గ్రామ పంచాయతీలు, 1,12,288 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 1,67,03,168 మంది ఓటర్లు ఉండగా.. వారిలో పురుష ఓటర్లు 81,65,894.. మహిళా ఓటర్లు 85,36,770, ఇతరులు 504 మంది ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొంది. అయితే, ఈ ఎన్నిల్లో ముగ్గురు పిల్లలు కలిగిన వారికి పోటీచేసే అవకాశం లేదు.ఇద్దరు పిల్లలు కన్నా ఎక్కువ మంది ఉంటే స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అనే నిబంధనను తొలగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. గతేడాది ఈ నిబంధనను ప్రభుత్వం తొలగిస్తుందని ఎదురు చూశారు. అదికాస్త జరగకపోవడంతో.. ప్రజాప్రతినిధుల నుంచి వస్తున్న ఒత్తిళ్ల మేరకు ఈ నిబంధనను ఎత్తివేసి ఎంత మంది పిల్లలు ఉన్నా పోటీ చేయవచ్చుననే నిబంధన అమల్లోకి తెచ్చేలా ప్రభుత్వం కసరత్తు చేసింది. అయితే, ప్రస్తుతం జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు ఉన్నవారు పోటీచేసే అవకాశం కల్పిస్తారని భావించిన వారికి నిరాశే ఎదురైంది. తెలంగాణలో ముగ్గురు పిల్లల నిబంధనలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు.ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనలో మార్పులు చేశారు. ప్రభుత్వం ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తివేసింది. ఆ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలు, అంతకన్నా ఎక్కువ మంది పిల్లలను కలిగినవారు కూడా పోటీచేయొచ్చు. గతేడాది నవంబర్ నెలలో.. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నాసరే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించే చట్ట సవరణ బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. దీంతో ఏపీలో ముగ్గురు పిల్లల నిబంధనను తొలగిపోయింది.అధిక జనాభాను నియంత్రించే క్రమంలో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 మే30వ తేదీ నుంచి ముగ్గురు పిల్లల నిబంధన అమల్లోకి వచ్చింది. 1994లో తీసుకొచ్చిన ఈ నిబంధన వల్ల అప్పటి నుంచి స్థానిక ఎన్నికల్లో పోటీకి చాలా మందికి అడ్డంకిగా మారింది. ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పురపాలక ఎన్నికల్లో పోటీకి అనర్హులని ఆనాటి ప్రభుత్వం చట్టం చేసింది. దాదాపు 30ఏళ్లుగా ఈ నిబంధనే కొనసాగుతోంది. అయితే, గతేడాది ఏపీ ప్రభుత్వం ఈ నిబంధనను తొలగించగా.. తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఈ నిబంధన కొనసాగుతూనే ఉంది. దీంతో తెలంగాణలో ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ముగ్గురు, అంతకంటే ఎక్కువ పిల్లలు కలిగిన వారు పోటీకి అనర్హులు పోటీచేసేందుకు సిద్ధమవుతున్న ముగ్గురు పిల్లలు కలిగిన వారికి షాకింగ్ విషయమేనని చెప్పొచ్చు.

# ఎక్కాడో తగ్గాలో... నెగ్గాలో దటీజ్ చంద్రబాబు

విజయవాడ, సెప్టెంబర్ 30, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత. ఆయన పార్టీని గత నాలుగు దశాబ్దాల నుంచి ఒంటిచేత్తో నడిపిస్తున్నారు. నాలుగుసార్లు అధికారంలోకి తేగలిగారు. కూటమితో నెగ్గారని కొందరు విమర్శించవచ్చు కానీ, ఆ కూటమిలోని మిత్ర పక్షాల ఇగోలను సంతృప్తి పరుస్తూ, వారు నొచ్చుకోకుండా నిర్ణయాలు తీసుకుంటూ తాను అనుకున్న పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లే నేతల్లో చంద్రబాబు నాయుడు ముందుంటారు. ఎందుకంటే చంద్రబాబు నాయుడుకు రాజకీయాలు ఎలా ఉంటాయో తెలుసు. తమ బలం.. ఎదుటి వారి బలహీనత.. ప్రత్యర్థికి అందిపుచ్చుకునే అవకాశం ఇవ్వకపోడం వంటి వాటిల్లో చంద్రబాబును మించిన నాయకుడు మరొకరు ఉండరు. నిజానికి ఎన్నడూ లేనిది కూటమి ప్రభుత్వానికి అధినేతగా ఉన్న చంద్రబాబు నాయుడు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తన పరిధిలో ఉన్నంత వరకూ కూటమిలోని మిత్ర పక్షాలకు తగిన గౌరవంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాలుగా పదవులు ఇవ్వడంలో చంద్రబాబు నాయుడు వెనకాడరు. కేంద్ర ప్రభుత్వంలో అధికారాన్ని పంచుకున్నా మోదీని ఇబ్బంది పెట్టకుండా తన మద్దతు అవసరం అని తెలిసినప్పటికీ కేవలం రెండు కేంద్ర మంత్రి పదవులతోనే సరిపెట్టుకున్న చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అసవరమైన నిధులను, ప్రాజెక్టులను తేవడంలో కొంత సక్సెస్ అయ్యారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరగాలంటే కేంద్రంతో కయ్యం కంటే స్నేహం మంచిదని భావించి గొంతెమ్మ కోరికలకు పోకుండా తగ్గి ఉంటూ అన్నీ తెచ్చుకుంటున్నారు. తాజాగా అసెంబ్లీలో జరిగిన పరిణామాలకు చంద్రబాబు నాయుడు బాధ్యుడు కారు. బొండా ఉమామహేశ్వరరావు కానీ, నందమూరి బాలకృష్ణ కానీ చేసిన వ్యాఖ్యలు కూటమిలోని మిత్రపక్షాలను ఇబ్బందిపెట్టే విధంగా ఉన్నాయి. అందుకే చంద్రబాబు నాయుడు తానే నడుంబిగించారు. నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. వైరల్ ఫీవర్ బాధపడుతూ హైదరాబాద్ లోని తన నివాసంలో ఉన్న పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, నందమూరి బాలకృష్ణ చిరంజీవి పై చేసిన కామెంట్స్ పై కూడా ఆయన వివరణ ఇచ్చినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ మనసు నొచ్చుకోకుండా చంద్రబాబు తగ్గి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏడు పదులు



దాటిన వయసులో ఆయన తనవద్దకు రావడంతో పవన్ కల్యాణ్ కూడా కూల్ అయినట్లు తెలిసింది. దటీజ్ చంద్రబాబు.రికార్డుల నుంచి తొలగింపు హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తాను చేసిన వ్యాఖ్యలను సాధారణ కామెంట్స్ గానే తీసుకున్నారు. పైగా తాను అన్నదాంట్లో తప్పేముందని ప్రశ్నించినట్లు తెలిసింది. తాను ఉన్న మాటలే మాట్లాడానని, అక్కడ జరిగిన విషయాన్ని కొందరు సభ్యులు సభతో పాటు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటే తాను ఉండబట్టలేక నిజం చెప్పాల్సి వస్తుందని టీడీపీ నాయకత్వం ముందు తన వాదనను వినిపించినట్లు సమాచారం. వాస్తవానికిశాసనసభలో బాలయ్యచేతనే తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేశారని తెలిసింది. అయితే అందుకు బాలకృష్ణ అంగీకరించలేదని పార్టీ నేతలు ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు.అందుకే ఇక కామినేని శ్రీనివాస్ చేత శాసనసభలో జీరో అవర్ లో ఇటీవల తన సభలో ప్రస్తావించిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిప్యూటీ స్పీకర్ ను కోరారు. తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి కనుక ఆ వ్యాఖ్యల సందర్భంగా జరిగిన వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలని టీడీపీ నాయకత్వం కామినేని శ్రీనివాస్ చేత చెప్పించినట్లు తెలిసింది. దీంతో కామినేని శ్రీనివాస్ విజ్ఞప్తితో సభలో చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించారు. మొత్తం సినీరంగంపై చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించారు. రికార్డుల నుంచి సినీరంగంపై వ్యాఖ్యల తొలగింపును జనసేన పార్టీ కూడా స్వాగతించడం విశేషం. అంటే బాలకృష్ణ చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. మరొకవైపు సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి కూడా నందమూరి బాలకృష్ణ ఎవరినీ అవమానించలేదని అన్నారు. గత ప్రభుత్వంలో నలిగిన ప్రతి సినిమా వాడి కోసం ఆయన గళమెత్తారన్నారు. ఆ ఆవేశం ఎవరిమీద కాదు.. టాలీవుడ్ గౌరవం కోసమేనని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి బాలకృష్ణను వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయితే బాలకృష్ణ వ్యాఖ్యలు అప్పటికే రాజకీయదుమారం కావడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటనచేయాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం ఒక టీమ్ అని, టీమ్‌లో ఏ ఒక్కరు తప్పు చేసినా చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే మన లక్ష్యానికి విఘాతం కలుగుతుందని అన్నారు. నందమూరి బాలకృష్ణ తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోబోనని చెప్పడంతోనే కామినేనిని సహకారంతో ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. తాను కూడా సభలో అందరితో పాటు బాలకృష్ణకు కూడా పరోక్షంగా వార్నింగ్ ఇచ్చినట్లయిందని అంటున్నారు.

# పేర్ని నానికి నో ఆప్షన్...



విజయవాడ, సెప్టెంబర్ 30, మాజీ మంత్రి పేర్ని నాని విషయంలో జగన్ తిరిగి తన నిర్ణయం మార్చుకున్నారని తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నాని ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ పేర్నినాని పోటీ చేయాలని జగన్ ఆదేశించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నానికి బదులు ఆయన కుమారుడు పేర్నిసాయి కృష్ణమూర్తి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2029 ఎన్నికల్లో పేర్ని నానిని పోటీ చేయాలని ఇటీవల పేర్నినానికి గట్టిగా జగన్ చెప్పినట్లు తెలిసింది. పేర్నినాని కొంత తటపటాయించినా వచ్చే ఎన్నికలు కీలకమని, ఈసారి మాత్రం మీరే పోటీ చేయాలంటూ పేర్ని నానిని ఉద్దేశించి కొంత గట్టిగానే చెప్పినట్లు సమాచారం. దీంతో అందుకు పేర్ని నాని కూడా అంగీకరించినట్లు తెలిసింది. పేర్ని నాని తండ్రి పేర్ని కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండేవారు. ఆయన తదనంతరం రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న పేర్ని నాని కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా మచిలీపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పేర్ని నాని విజయం సాధించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం జగన్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి జగన్ వెంటే ఉన్నారు. పేర్ని నాని 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర చేతిలో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో తిరిగి పేర్ని నాని వైసీపీ నుంచి గెలిచారు. కొల్లు రవీంద్రను ఓడించారు. తర్వాత పేర్ని నాని జగన్ మంత్రివర్గంలో సినిమాటోగ్రఫీ మంత్రిగా పనిచేశారు పేర్నినాని మంచి వాగ్దాటి ఉన్న నేతగా పార్టీలో పేరుపొందారు. కాపు సామాజికవర్గానికి చెందిన పేర్ని నాని తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగించడానికి రాజకీయాల్లోకి వచ్చారంటారు. ఆయన తన మాటలతో 2024లో తన కుమారుడు మచిలీపట్నంలో ఓటమి పాలయిన తర్వాత రాష్ట్రంలోనూ వైసీపీ అధికారం కోల్పోయిన పిదప పార్టీకి మౌత్ పీస్ గా తయారయ్యారు. అంశం ఏదైనా పేర్ని నాని మాట్లాడే మాటల్లో ఖచ్చితత్వం ఉంటుందని అంటారు. ఆయన తన వాగ్దాటితో అధికార పక్షంపై విరుచుకుపడతారు. ప్రధానంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పైనా, చంద్రబాబుపైనా విమర్శలు చేస్తూ పార్టీ క్యాడర్ లో పేరు తెచ్చుకున్నారు. అందుకే జగన్ వచ్చే ఎన్నికల్లో తనకు అండగా ఉండేదుకు పోటీ చేయాల్సిందేనని ఖచ్చితంగా చెప్పడంతో పేర్ని నాని కూడా అందుకు అంగీకరించినట్లు చెబుతున్నారు. సో.. వచ్చే ఎన్నికల్లో పేర్ని నాని పోటీ

# డిజిటల్ బుక్ లో వైసీపీపైనే ఫిర్యాదులు

గుంటూరు, సెప్టెంబర్ 30, తెలుగుదేశం పార్టీ తమ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులను ఎదుర్కొనేందుకు రెడ్ బుక్ తీసుకొచ్చింది. అందులో అన్నీ రాసుకుని వడ్డీతో సహా బాకీ తీర్చేస్తామని మంత్రి నారా లోకేష్ గత ఎన్నికల సమయంలో పలుమార్లు చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ తీసుకొచ్చింది. వైసీపీ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేధింపులను ఇందులో నమోదు చేయాలని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ లాంచ్ చేయడం తెలిసిందే.ఏపీ మాజీ మంత్రి విడదల రజనీకి వైసీపీ డిజిటల్ బుక్‌లో షాక్ తగిలింది. చిలకలూరిపేటలోని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆదివారం నాడు వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా విడదల రజినిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రావు సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ, '2022లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నవతరం పార్టీ ఆఫీసుతో పాటు, నా ఇల్లు, కారుపై మాజీ మంత్రి విడదల రజనీ దాడి చేయించారు. ఈ ఘటనపై తగిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశానని' వివరించారు.డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు అనంతరం వచ్చిన టికెట్‌ను చూపించారు. తనకు కనుక జగన్ న్యాయం చేస్తే.. వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఈ డిజిటల్ బుక్ యాప్ ద్వారా న్యాయం అందుతుందని నమ్మకం కలుగుతుందన్నారు రావు సుబ్రహ్మణ్యం. ఇందులో ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందని అందరికీ దీనిపై నమ్మకం కలుగుతుందని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు.వాస్తవానికి మాజీ మంత్రి విడదల రజిని చిలకలూరిపేటలోని తన ఇంటి వద్ద, వైసీపీ నాయకులు, శ్రేణులతో కలిసి వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌ను ఆవిష్కరించడం తెలిసిందే. ఇప్పుడు ఆమె మీద నియోజకవర్గం నుంచి ఫిర్యాదు రావడంతో వైసీపీ శ్రేణులు కంగుతిన్నాయి. దీనిపై వైసీపీ అధిష్టానం ఏం చర్యలు తీసుకుంటుందా అనేది ఉత్కంఠ రేపుతోంది.ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ?.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు ఎదుర్కొంటున్న అన్యాయం, వేధింపులు, కక్షలు, తప్పుడు కేసులు వీటికి ఒక సమాధానం, సాక్ష్యం కావాలి అని పార్టీ అధినేత వైఎస్ జగన్ జూఖీఅఖ డిజిటల్ బుక్ ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు సమాధానం ఈ డిజిటల్ బుక్ ద్వారా దొరుకుతుందన్నారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకి జగనన్న ఇస్తున్న భరోసా, అభయం అని పేర్కొన్నారు.

# తిరుమలలో మరో వివాదం

## అన్నను ఇరికిస్తున్న షర్మిల

విజయవాడ, సెప్టెంబర్ 30, షర్మిల మరోసారి తేనె తుట్టను కదిపారు. కూటమిని నిలదీసే క్రమంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ చర్యలను బయటపెట్టారు. రెండు రోజుల కిందట తిరుమలను సందర్శించారు ఏపీ సీఎం చంద్రబాబు. రాష్ట్రవ్యాప్తంగా టీటీడీ తరపున 5 వేల ఆలయాలు నిర్మిస్తామని ప్రకటించారు. దళిత వాడలతో పాటు ఎస్సీ కాలనీలో వాటిని నిర్మించడం ద్వారా సనాతన ధర్మంతో పాటు హిందూ సాంప్రదాయాలను విస్తరిస్తామని చెప్పుకొచ్చారు. దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు పిసిసి అధ్యక్షురాలు షర్మిల. దళిత వాడల్లో గుడులు కట్టడం ఏంటని నిలదీసినంత పని చేశారు. వాటిని రాష్ట్ర అభివృద్ధి కోసం ఖర్చు చేయవచ్చు కదా అని సలహా ఇచ్చారు. ఎట్టి



పరిస్థితుల్లో దీనిని అడ్డుకుంటామని హెచ్చరించారు. దీనిపై హిందూ ధార్మిక సంఘాలు, హిందుత్వవాదులు, స్వామిజీలు మండిపడుతున్నారు. షర్మిల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. వైయస్సార్ కాంగ్రెస్ హయాంలో జరిగిన పరిణామాలను గుర్తు చేస్తున్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం అనేది ఒక హిందూ ధార్మిక సంస్థ. ప్రపంచవ్యాప్తంగా ఉండే హిందువులు, శ్రీవారి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. టీటీడీకి ప్రతి ఏటా వేలకోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుంది. అదే సొమ్ముతో టీటీడీ ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ముఖ్యంగా దేవాలయాల నిర్వహణ, ఆసుపత్రుల ఏర్పాటు, సత్రాల నిర్మాణం వంటివి చేపడుతూ వస్తోంది. అందులో భాగంగానే దళితవాడలు, ఎస్సీ కాలనీల్లో ఆలయాలు నిర్మిస్తామని చెప్పారు ఏపీ సీఎం చంద్రబాబు. కానీ దానిని తప్పుపట్టారు. అదంతా ప్రభుత్వ సొమ్ముగా చెప్పుకొచ్చారు. సెక్యులరిజం ప్రభుత్వం నడుస్తోందని తీవ్ర పదజాలం వాడారు.అయితే ఇప్పుడు షర్మిలపై హిందుత్వవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైసిపి హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25 వేల చర్చిలు ప్రభుత్వ స్థలాల్లో నిర్మితమయ్యాయని ఆరోపిస్తున్నారు. వైసీపీ హయాంలో అన్యమత ప్రచారం పతాక స్థాయికి చేరిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. చర్చిలతో పాటు ముస్లిం ప్రార్థనలయాలకు భారీ ఎత్తున నిధులు కేటాయించడాన్ని కూడా ప్రస్తావిస్తున్నారు. అటువంటి కుటుంబం నుంచి వచ్చిన షర్మిల తీరు అలానే ఉంటుందని మండిపడుతున్నారు. అక్కడితో ఆగడం లేదు. ఆస్తి వివాదం నేపథ్యంలోనే అన్నను విభేదించారని.. బయటకు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరారని.. ఇద్దరూ సంపాదించిన ఆస్తులు లక్షల కోట్లలో ఉంటాయని.. వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించవచ్చు కదా? పేద ప్రజలకు ఉపయోగించవచ్చు కదా? అని డిమాండ్ చేస్తున్నారు. షర్మిల తాను వివాదం చేయడమే కాక.. అదే వివాదంలో తన సోదరుడు జగన్మోహన్ రెడ్డిని సైతం తెస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయి. తద్వారా గత ప్రభుత్వ హయాంలో అన్యమత ప్రచారం, ప్రాధాన్యత ఎక్కువైందని చెప్పించే ప్రయత్నమా? అన్న అనుమానాలకు కూడా ఉన్నాయి. ఎందుకంటే ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డి పై అదే ఆగ్రహాన్ని కొనసాగిస్తున్నారు షర్మిల. ఇప్పుడు హిందూ దేవాలయాలపై వ్యాఖ్యానించడం ద్వారా.. జగన్ చర్యలను గుర్తు చేసేలా ఆమె వ్యవహరిస్తున్నారని విశ్లేషకులు సైతం అభిప్రాయపడుతున్నారు. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఏపీలో 18 నగరవనాలు

అనంతపురం, సెప్టెంబర్ 30,ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కేంద్రానికి కీలక ప్రతిపాదన చేసింది. రాష్ట్రంలో కొత్తగా 18 నగర వనాలను ఏర్పాటు చేయాలని కోరింది. అన్ని నియోజకవర్గాల్లో నగర వనాలు ఉండాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యం దిశగా ఇప్పటికే పనులు జరిగాయి. ఇప్పటివరకు 54 నియోజకవర్గాల పరిధిలో 61 పార్కులకు అనుమతి లభించింది. వీటిలో 18 పార్కులను ఇప్పటికే ప్రజల కోసం ప్రారంభించారు. మరో 10 పార్కులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. మిగిలిన 33 చోట్ల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. కేంద్రం ఆమోదం తెలిపిన వెంటనే 11 జిల్లాల పరిధిలోని 14 నియోజకవర్గాల్లో ఈ పార్కులను ఏర్పాటు చేస్తారు. ఇది రాష్ట్రంలో పచ్చదనాన్ని పెంచే పెద్ద ప్రణాళికలో భాగమని చెబుతున్నారు అధికారులు.ఇప్పటివరకు మంజూరైన వాటికి అదనంగా, ఇప్పుడు మరో 18 నగర వనాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. ఈ కొత్త పార్కులను శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, నెల్లూరు, తిరుపతి, శ్రీసత్యసాయి, వైఎస్సార్ కడప జిల్లాల్లో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటి వరకు అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల్లో ఒక్క నగరవనం కూడా ఏర్పాటు కాలేదు.మాచర్ల ప్రజలుఈ జిల్లాల్లో నగర వనాల కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలపై కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు ప్రతిపాదనలు పంపాలని ఇటీవల అటవీశాఖ ఆయా జిల్లాల కలెక్టర్లను కోరింది. బాపట్ల, బాపట్ల జిల్లా చీరాల, శ్రీసత్యసాయి జిల్లా కల్యాణదుర్గం, చిత్తూరు జిల్లా కుప్పం, గజరామం, అనంతపురం, కడప జిల్లా బద్వేల్, కర్నూలు జిల్లా ఆదోని పట్టణం, కర్నూలు జిల్లా డోన్, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ, శ్రీ సత్యసాయి ఎకోపార్కులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ పార్కుల ద్వారా వాతావరణ కాలుష్యానికి చెక్ పెట్టొచ్చంటున్నారు అధికారులు. అందుకే ప్రభుత్వం ఈ నగర వనాలపై ఫోకస్ పెట్టింది. కేంద్రం సహకారంతో ప్రతి నియోజకర్గంలో ఈ పార్కులను ఏర్పాటు చేసేలా ప్లాన్ చేసింది.

# సహాయ నిరాకరణలో సచివాలయ ఉద్యోగులు

ఒంగోలు, సెప్టెంబర్ 30, ఏపీలో ఉద్యోగుల సంక్షేమం కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదా? వార్డు-గ్రామ సచివాలయ ఉద్యోగులు పోరుబాటకు రెడీ అవుతున్నారా? దీని వెనుక అసలేం జరిగింది? వారి సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడమే కారణమా? అక్టోబర్ ఒకటిన పింఛన్ల పంపిణీకి దూరంగా ఉండాలని ఉద్యోగులు డిసైడ్ అయ్యారా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఏపీలో ఏడాదిగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతున్నాయంటే అందుకు కారణం వార్డు-గ్రామ సచివాలయ ఉద్యోగులు. ఇప్పుడు ఆ ఉద్యోగులు పోరుబాటకు సిద్ధమయ్యారు. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు రెడీ అయ్యారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులు జేఏసీగా ఏర్పడ్డారు. అంచెలంచెలుగా కార్యాచరణను మొదలుపెడుతున్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఆ ఉద్యోగులు పోరుబాటకు సిద్ధమయ్యారు. ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకోనున్నారు. తాజాగా అందుకున్న సమచారం మేరకు చాలా జిల్లాల్లో ఉద్యోగులు వాట్సాప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ అయినట్టు తెలుస్తోంది. ఒకవిధంగా చెప్పాలంటే ఇదొక సహాయ నిరాకరణగా చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామ-వార్డు సచివాలయం కేంద్రంగా సుమారు 13 శాఖలకు సంబంధించిన పని చేస్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చిన నుంచి ఇప్పటివరకు పైస్థాయి అధికారులు మెల్ల మెల్లగా ఆ ఉద్యోగులపై పని భారం పెంచే ప్రయత్నం చేశారు.. చేస్తున్నారు కూడా. కేవలం మాతృ శాఖ పనులు కాకుండా డోర్ టూ డోర్ సర్వేలు చేయిస్తున్నారుసర్వేల పేరుతో ప్రతీ ఇంటికి వారానికి రెండుమూడు సార్లు వెళ్తున్నట్లు చెబుతున్నారు. దీనివల్ల చాలామంది ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. పింఛన్ల పంపిణీ వ్యవహారం కత్తి మీద సాముగా మారింది. ఉదయం ఏడు గంటలకు పింఛన్ల పంపిణీ అయితే తెల్లవారుజాము నుంచే పైస్థాయి అధికారులు ఫోన్లు చేసి ఫీల్డ్‌లో ఉన్నారా? లేరా అంటూ వేధించడం మొదలుపెడుతున్నారని చెబుతున్నారు. నెట్ సదుపాయాలు లేని ప్రాంతాల్లో తమకు తెలీదు.. ఏదో ఒకటి చేయాలంటూ ఉద్యోగులపై పైస్థాయి అధికారులు ఒత్తిడి చేస్తున్నారట. పింఛన్ల పంపిణీ పూర్తి కాగానే, ఆఫీసుకొచ్చి పెండింగ్‌లో ఉన్న పనులు చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. పంచాయతీ సెక్రటరీల నుంచి ఎంపిడిఓలు, ఆ తర్వాత అన్ని శాఖల అధికారుల అజమాయిషీ కొనసాగడంపై తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ఇతర శాఖల అదనపు పనులు తప్పించాలని చాన్నాళ్లుగా వేడుకుంటున్నారు. అలాగే తమకు ఇచ్చే వేతనాలు మాతృ సంస్థ చెల్లించేలా పలు డిమాండ్లతో రాష్ట్ర స్థాయిలో కార్యాచరణ రెడీ చేశారు. ఈ నేపథ్యంలో దశలవారీగా ప్రభుత్వంతో తాడో పేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారట. ఈనెల 29 అంటే సోమవారం లోపు చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు. లేకుంటే అక్టోబర్ ఒకటిన సామాజిక పింఛన్లను పంపిణీ చేయబోమని ఇప్పటికే ఆ ఉద్యోగుల జేఏసీ నోటీసు ఇచ్చింది. అంతేకాదు కొన్ని జిల్లాల్లో సిబ్బంది ఇప్పటికే తమ నిరసన వ్యక్తం చేస్తూ అధికారిక వాట్సాప్ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అవుతున్నారు. ఈ లెక్కన అక్టోబరు ఒకటిన పింఛన్ల మాటేంటన్నది అసలు ప్రశ్న. దీనిపై ప్రభుత్వం జోక్యం చేసుకోకుండే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవని అంటున్నారు

# పొంచి ఉన్న సునామీ ముప్పు

కాకినాడ, సెప్టెంబర్ 30 మనదేశంలో గుజరాత్ తర్వాత అతిపెద్ద తీరరేఖ కలిగిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కు పేరుంది. ఆంధ్రప్రదేశ్లో తూర్పు, పశ్చిమ గోదావరి, నెల్లూరు, గుంటూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలు సముద్రానికి దగ్గరగా ఉంటాయి. ఈ ప్రాంతాలలో సముద్ర రవాణా జరుగుతూ ఉంటుంది. అయితే ఈ ప్రాంతాలలో వర్షాలు కురిసినప్పుడు.. సముద్రంలో ఆటుపోట్లు ఏర్పడినప్పుడు సముద్రపు నీరు ముందుకు వస్తుంది. అలల తాకిడి కూడా అధికంగా ఉంటుంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లిలో వర్షాకాలం సముద్రపు ఎగపోటు అధికంగా ఉంటుంది. అలలు ఉప్పొంగుతాయి. ఇక్కడ వర్షాకాలంలో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంటుంది. నీరు తీవ్రంగా రావడం వల్ల తీర ప్రాంతం నిత్యం కోతకు గురవుతూ ఉంటుంది.ఈసారి వర్షాకాలంలో అంతర్వేది ప్రాంతంలో పరిస్థితి భిన్నంగా ఉంది. నిత్యం ఈ ప్రాంతంలో సముద్రం అలలతో ఉప్పొంగుతూ ఉంటుంది. కానీ ఈసారి మాత్రం 500 మీటర్ల దూరం వెనక్కి వెళ్లిపోయింది. అంతేకాదు తీర ప్రాంతం కూడా మోకాళ్ల లోతు ఒండ్రు మట్టితో నిండిపోయింది. గతంలో ఎన్నడు కూడా ఇలా చూడలేదని గ్రామస్తులు అంటున్నారు. గతంలో సముద్రం ఇలా వెనక్కి వెళ్లినప్పటికీ సముద్ర మేటల వల్ల అలా జరిగి ఉండేదని.. ఇప్పుడు భయంగా ఉంటుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 500 మీటర్ల దూరం వెనక్కి వెళ్లిపోయిన సముద్రం ఏ క్షణమైన సరే ముందుకు రావచ్చని.. నష్టాన్ని కలగజేయవచ్చని ఇక్కడి మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మందు తలకెక్కిందా.. హ్యాంగోవర్ తగ్గాలంటే ఇలా ట్రై చేయండి



హ్యాంగోవర్ అనేది అతిగా మద్యం సేవించడం వల్ల వచ్చే ఒక అసౌకర్యమైన పరిస్థితి. తలనొప్పి, వికారం, అలసట, డీహైడ్రేషన్ వంటి లక్షణాలు హ్యాంగోవర్‌లో సాధారణం. హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం అయినప్పటికీ, కొన్ని చిట్కాలు దాని తీవ్రతను తగ్గించడానికి సహాయపడతాయి. హ్యాంగోవర్ అంటే ఏమిటి? మద్యం (ఎథనోల్) ఒక డైయూరెటిక్, అంటే ఇది మూత్రవిసర్జనను పెంచుతుంది, దీనివల్ల డీహైడ్రేషన్ వస్తుంది. మద్యం జీర్ణమైనప్పుడు, అసిటాల్డిహైడ్ అనే విషపూరిత రసాయనం ఉత్పత్తి అవుతుంది, ఇది హ్యాంగోవర్ లక్షణాలకు ప్రధాన కారణం. "పడకగదిలో సుఖం కావాలంటే .. వేడి పాలల్లో ఇది కలిపి తాగండి.. మీకు తిరుగుండదు." హ్యాంగోవర్ లక్షణాలు: మద్యం ఎక్కువగా తాగడం వల్ల తలనొప్పి, వికారం , వాంతులు , అలసట , బలహీనత, డీహైడ్రేషన్ (దాహం, నోరు పొడిబారడం), కండరాల నొప్పులు, తల తిరగడం, కాంతి , శబ్దానికి సున్నితత్వం, చిరాకు, ఏకాగ్రత లేకపోవడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. హ్యాంగోవర్ తగ్గించడానికి మార్గాలు: " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" హ్యాంగోవర్‌ను పూర్తిగా నివారించడానికి మద్యం సేవించకపోవడమే ఉత్తమ మార్గం. మద్యం ఎక్కువగా సేవించినట్లయితే కొన్ని చిట్కాలతో హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించుకోవచ్చు. మద్యం సేవించేటప్పుడు , తరువాత పుష్కలంగా నీరు త్రాగాలి. ఆల్కహాల్ డైయూరెటిక్ కాబట్టి, ఇది శరీరం నుండి ద్రవాలను కోల్పోయేలా చేస్తుంది. నీరు, కొబ్బరి నీరు, జ్యూస్‌లు వంటి ద్రవాలను తాగడం వల్ల డీహైడ్రేషన్‌ను నివారించవచ్చు. ఎలక్ట్రోలైట్స్ రీప్లేస్ చేయండి: మద్యం సేవించడం వల్ల శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ (సోడియం, పొటాషియం, మెగ్నీషియం) స్థాయిలు తగ్గుతాయి. స్పోర్ట్స్ డ్రింక్స్ లేదా ఎలక్ట్రోలైట్ పౌడర్ కలిపిన నీటిని తాగడం వల్ల కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. తగినంత విశ్రాంతి తీసుకోండి: మద్యం సేవించిన తరువాత శరీరం కోలుకోవడానికి సమయం పడుతుంది. తగినంత నిద్ర పోవడం చాలా ముఖ్యం. ఒతినివ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" తేలికపాటి ఆహారం తీసుకోండి: మద్యం సేవించిన తరువాత జీర్ణక్రియ మందగిస్తుంది. తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవడం మంచిది. పండ్లు, కూరగాయలు, సూప్‌లు, టోస్ట్ వంటి ఆహారాలు తీసుకోవచ్చు. తలనొప్పికి మందులు: తలనొప్పి తీవ్రంగా ఉంటే ఐబుప్రోఫెన్ లేదా నాప్రోక్సెన్ వంటి ఓవర్-ది-కౌంటర్ నొప్పి నివారణ మందులు తీసుకోవచ్చు. ఆస్పిరిన్ మరియు పారాసెటమాల్ వంటి మందులను ఖాళీ కడుపుతో తీసుకోకూడదు. విటమిన్ సి: విటమిన్ సి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది మరియు మద్యం వల్ల కలిగే నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం: అల్లం వికారం మరియు వాంతులను తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం టీ తాగవచ్చు లేదా అల్లం ముక్కను నమలవచ్చు. తేనె: తేనెలో ఫ్రక్టోజ్ ఉంటుంది, ఇది శరీరం ఆల్కహాల్‌ను వేగంగా జీర్ణం చేయడంలో సహాయపడుతుంది. వ్యాయామానికి దూరంగా ఉండండి: హ్యాంగోవర్‌తో ఉన్నప్పుడు వ్యాయామం చేయడం వల్ల డీహైడ్రేషన్ మరియు లక్షణాలు మరింత తీవ్రమవుతాయి. మళ్ళీ మద్యం సేవించవద్దు: "హెయిర్ ఆఫ్ ది డాగ్" అనే పద్ధతిలో హ్యాంగోవర్‌ను తగ్గించడానికి మళ్ళీ మద్యం సేవించడం తాత్కాలిక ఉపశమనాన్ని ఇస్తుంది, కానీ ఇది సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది. నివారణ మార్గం: హ్యాంగోవర్‌ను నివారించడానికి ఉత్తమ మార్గం మద్యం సేవించక పోవడం లేదా మితంగా సేవించడం మంచిది. ఖాళీ కడుపుతో మద్యం సేవించవద్దు. తక్కువ ఆల్కహాల్ శాతం ఉన్న పానీయాలను ఎంచుకోండి. నెవ ్మదిగా త్రాగండి మరియు మద్య పానాల మీరు తాగే పరిమి తులను తెలుస ుకోండి. హ్యాంగోవర్ చాలా అసౌక ర్యంగా ఉంటుంది, కానీ సాధార ణంగా ఇది ప్రమాద కరం కాదు. అయితే ఈ అనుస రించడం ద్వారా, మీరు హ్యాంగోవర్ లక్షణాలను తగ్గించ వచ్చు . త్వరగా కోలుకో వచ్చు. లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా ఎక్కువ కాలం కొనసాగితే, వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# చికెన్ బోన్స్ తినొచ్చా? తింటే ఏమవుతుంది!



చికెన్ అంటే చాలా మంది ఇష్టంగా తింటారు. కానీ చికెన్ తినేవాళ్ళు చాలా మంది చికెన్ బోన్స్ కూడా తింటూ ఉంటారు. చికెన్ బోన్స్ లో ఉన్న మూలగను బాగా ఇష్టంగా తినే వాళ్ళు ఉంటారు. అయితే చికెన్ బోన్స్ తినొచ్చా .. చికెన్ బోన్స్ తింటే ఏం జరుగుతుంది వంటి అనేక విషయాలను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. చికెన్ బోన్స్ తినటం మంచిదేనా? చాలామంది చికెన్ బోన్స్ తినడం మంచిది కాదు అని చెబుతారు కానీ చికెన్ బోన్స్ తినడం మంచిది. అయితే బ్రాయిలర్ చికెన్ బోన్స్ మాత్రం తినొద్దు. నాటు కోడి బోన్స్ తినొచ్చు. చికెన్ బోన్ మజ్జలో కొల్లాజన్, కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్, గ్లైసిన్, గ్లూకోసమైన్ తో సహా అనేక ప్రోత్సాహకసమ్మేళనాలు ఉంటాయి.ఇవి మనలో వాపులు, నొప్పులు తగ్గిస్తాయి. మన చర్మ ఆరోగ్యానికి, కీళ్ల పనితీరుకు ఇవి ఎంతగానో దోహదం చేస్తాయి. "వైద్యులు సర్జరీ ఎలా చేస్తారో తెలుసా?" చికెన్ బోన్స్ లో ఫుల్ పోషకాలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండే గ్లైసిన్ మరియు కంజుగేటెడ్ లినోలెయిక్ యాసిడ్ మన శరీర ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. అంతేకాదు చికెన్ బోన్స్ లో విటమిన్లు ం మరియు ః, విటమిన్లు ః1, ః5 మరియు ః7 కూడా ఉన్నాయి, ఇవి జీవక్రియ మరియు శక్తి మార్పిడికి సహాయపడతాయి. చికెన్ బోన్స్ మూలుగ లో ఖనిజాలు జింక్, ఐరన్, కాల్షియం మరియు సెలీనియం ఉంటాయి. ఇవి మన శరీరానికి కావలసిన పోషకాలు ఇస్తాయి. బ్రాయిలర్ కోడి బోన్స్ తినటం మంచిది కాదు అయితే బ్రాయిలర్ చికెన్ కు ఇచ్చే ఇంజక్షన్ల కారణంగా వాటి బోన్స్ తినడం మంచిది కాదని చెబుతారు. బ్రాయిలర్ కోళ్లు త్వరగా పెరగడం కోసం వాటికి ఇంజక్షన్లు ఇస్తారు. ఆ ఇంజక్షన్ల ప్రభావం కోళ్ల బోన్స్ పైన ఎక్కువగా ఉంటుంది. ఇవి కోళ్ల ఎముకతో పాటు అందులో ఉండే మూలగ పైన కూడా ప్రభావాన్ని చూపిస్తాయి. అందుకే బ్రాయిలర్ కోళ్లకు చెందిన ఎముకలను తింటే అనారోగ్యమని చెబుతున్నారు. 5 5 00:00 / 01:59 నాటు కోడి బోన్స్ తింటే బోలెడు లాభాలు ఇది వివిధ వ్యాధులకు కారణమవుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా ఇలా ఇంజక్షన్లతో పెరిగిన కోళ్ళ ఎముకలు తింటే క్యాన్సర్ మాత్రమే కాదు ఏడు రకాల వ్యాధులు వస్తాయని హెచ్చరిస్తున్నారు. అయితే నాటుకోడికి చెందిన బోన్, బోన్ మారో తినడం మంచిదేనని ఇందులో మంచి పోషకాలు మన శరీరానికి ఎంతగానో దోహదం చేస్తాయని చెబుతున్నారు. కనుక కోడి బోన్స్ తినే విషయంలో ప్రధానంగా ఈ విషయాలను ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి.

# ఉదయాన్నే అంజీర వాటర్ తాగండి.. అంతులేని ఆరోగ్యం పొందండి.

అంజీర్ పండు, దీనిని అత్తి పండు అని కూడా అంటారు. ఇది ఒక తియ్యటి, రుచికరమైన పండు. ఇది మధ్యధరా ప్రాంతానికి చెందినది, కానీ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సాగు చేస్తున్నారు. అంజీర్ పండులో అనేక పోషకాలు ఉన్నాయి మరియు ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాకుండా ప్రతిరోజూ ఉదయం అంజీర్ నీరు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది పోషకాలతో నిండిన ఒక అద్భుతమైన పండు. దీనిని నీటిలో నానబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగడం వల్ల శరీరం అనేక విధాలుగా లాభపడుతుంది. అంజీర్ పోషక విలువలు: అంజీర్‌లో విటమిన్లు (విటమిన్ ఎ, విటమిన్ బి, విటమిన్ కె), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్), ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. "మద్యం బాబులు జర జాగ్రత్త.. ఇవి తింటే ఇంక అంతే..!" అంజీర్ నీటి ప్రయోజనాలు: జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది . జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ప్రేగు కదలికలు సులభమవుతాయి . కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అంజీర్‌లో కేలరీలు తక్కువగా ఉంటాయి . ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీనివల్ల అతిగా తినడం తగ్గుతుంది . బరువు నియంత్రణలో ఉంటుంది. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల జీవక్రియ కూడా మెరుగుపడుతుంది, ఇది బరువు




తగ్గడానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది: అంజీర్‌లో పొటాషియం ఉంటుంది, ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంజీర్‌లో ఒమేగా 3 , ఒమేగా 6 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: అంజీర్‌లో ఉండే ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది."బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అంజీర్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టాన్ని నివారిస్తాయి మరియు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరం రోగాలతో పోరాడటానికి సిద్ధంగా ఉంటుంది. చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అంజీర్‌లో ఉండే విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది . వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తుంది. అంజీర్ నీరు తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఎముకలను బలపరుస్తుంది: అంజీర్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్ ఉంటాయి, ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఆస్టియోపోరోసిస్ ప్రమాదం తగ్గుతుంది. శక్తిని అందిస్తుంది: అంజీర్ సహజ చక్కెరలకు మంచి మూలం. ఉదయాన్నే అంజీర్ నీరు తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది . రోజంతా ఉత్సాహంగా ఉంటారు. ంటలవతీబితిబవఎవనిబి అంజీర్ నీటిని ఎలా తయారు చేయాలి: 2-3 అంజీర్ పండ్లను రాత్రంతా ఒక గ్లాసు నీటిలో నానబెట్టండి. ఉదయాన్నే ఆ నీటిని వడగట్టి తాగండి. నానబెట్టిన అంజీర్ పండ్లను కూడా తినవచ్చు. ఉదయాన్నే ఖాళీ కడుపుతో అంజీర్ నీరు తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. జాగ్రత్తలు: అంజీర్ నీరు ఒక ఆరోగ్యకరమైన పానీయం. దీనిని ప్రతిరోజూ ఉదయం తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొంతమందికి అంజీర్ వల్ల అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. అలాంటివారు అంజీర్ తీసుకోకపోవడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు అంజీర్ తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. అధిక మోతాదులో అంజీర్ తీసుకోవడం వల్ల కడుపు నొప్పి, విరేచనాలు వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్య ఉంటే వైద్యుల సలహా తీసుకోవడం ఉత్తమం.

# పోషకాల గని : ఉదయాన్నే ఈ పొడిని ఒక చెంచా తింటే చాలు.. మీలో సగం రోగాలు మాయం

మునగాకుఅనేది "సూపర్ ఫుడ్"గా గుర్తింపు పొందింది.మునగాకు పొడి ప్రాచీన ఆయుర్వేద వైద్య విధానంలో ప్రాధాన్యాన్ని పొందినది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు ఉండటం వలన ఇది రోజువారీ జీవనశైలిలో కీలకమైన భాగంగా మారింది. ప్రతిరోజూ ఒక చెంచా మునగాకు పొడిని ఆహారంలో చేర్చడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. 1. పుష్కల పోషకాలు మునగాకు పొడిలో ప్రోటీన్లు, విటమిన్ ం, అ, ఇ, కె, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి అనేక పోషకాలు అధికంగా ఉంటాయి. విటమిన్ అ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. క్యాల్షియం ఎముకల బలానికి అవసరం. ఐరన్ రక్తహీనతను తగ్గించి, శరీరానికి శక్తినిస్తుంది. " ఆపరేషన్ చేసి బిడ్డను ఎలా బయటకు తీస్తారంటే?" 2. యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను తగ్గించి, కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు అడ్డుకట్ట వేస్తాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. 3. రోగనిరోధక శక్తి పెంపు మునగాకు పొడిలో ఉన్న విటమిన్ అ , ఇతర జీవక్రియ పదార్థాలు రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తాయి. ఇది నిత్యజీవితంలో వస్తువుల కష్మలాలకు మరియు వైరస్‌లకు వ్యతిరేకంగా శరీరాన్ని రక్షిస్తుంది. వైరల్ జ్వరం, తక్కువ రక్తపోటు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. 4. రక్తపుటల నియంత్రణ మునగాకు పొడిని రోజూ తీసుకోవడం ద్వారా రక్తపోటు సరిగా ఉండేలా చేయవచ్చు. ఇందులో పొటాషియం , మ్యాగ్నీషియం అధికంగా ఉండటం వల్ల రక్తనాళాల మరింత ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడుతుంది. ఇది హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "బోటి కూర లొట్టలేసుకుంటూ తింటున్నారా?.. అయితే ఇది మీకే..!" ఖనీలివతీవట ఃఎ 5. జీర్ణక్రియకు సహాయం మునగాకు పొడిలో ఉన్న ఫైబర్ జీర్ణవ్యవస్థను శుభ్రపరుస్తుంది. గ్యాస్, అపచయం, మరియు జీర్ణక్రియ సమస్యలు ఉండే వారికి ఇది ఎంతో ఉపశమనం ఇస్తుంది. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది. 6. రక్తంలో చక్కెర నియంత్రణ మధుమేహం ఉన్నవారికి మునగాకు పొడి ఒక అద్భుతమైన సహాయకారి. ఇందులో ఇసోథియోసైనేట్లు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తాయి. ఇది రక్తంలో ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. 7. చర్మం, జుట్టు ఆరోగ్యం మునగాకు పొడిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఇ మరియు సప్లిమెంట్లు చర్మం మరియు జుట్టుకు తేజస్సును అందిస్తాయి. చర్మం మీద గుల్లలు, మచ్చలు తగ్గుతాయి. జుట్టు ఒత్తుగా, బలంగా పెరుగుతుంది. జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినివ "నారింజ విత్తనాలను పడేస్తున్నారా? వీటితో ఏం చేయొచ్చో తెలుసా?" 8. కీళ్ల నొప్పుల నివారణ మునగాకు పొడి శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గించడంలో గొప్ప పాత్ర పోషిస్తుంది. ఆర్థరైటిస్, కీళ్ల నొప్పుల వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉపశమనం ఇస్తుంది. ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలను కలిగి ఉండటం వల్ల శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తుంది. 9. దెబ్బతిన్న కణజాలాల పునరుద్ధరణ మునగాకు పొడిలో ఉన్న ప్రోటీన్లు మరియు ఖనిజాలు కణజాలాల పునరుద్ధరణకు తోడ్పడతాయి. ఇది గాయాలు త్వరగా నయం కావడంలో సహాయపడుతుంది. 10. శరీర డిటాక్సిఫికేషన్ మునగాకు పొడి శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. ఇది కాలేయం మరియు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తుంది. శరీరంలోని వ్యర్థ పదార్థాలను తొలగించి శరీరాన్ని శుభ్రపరుస్తుంది. ఎలా తీసుకోవాలి? ప్రతిరోజూ ఉదయాన్నే తేలికపాటి గోరు వెచ్చని నీటిలో ఒక చెంచా మునగాకు పొడిని కలిపి తాగడం మంచిది. దీనిని ద్రాక్షరసం, పాలు, లేదా స్మూతీల్లో కలుపుకోవచ్చు. ంటలవతీబితిబవఎవనిబి జాగ్రత్తలు మునగాకు పొడిని రోజువారీ జీవితంలో చేర్చడం ద్వారా మీ ఆరోగ్యం బలంగా, సమతౌల్యంగా ఉంటుంది. ఇది ప్రకృతి నిపుణుల ఆహారంగా మారిన ఒక అద్భుతమైన నాచురల్ టానిక్. అయితే ఎక్కువగా తీసుకోవడం శరీరానికి ప్రతికూల ప్రభావాలు చూపవచ్చు. గర్భిణీ స్త్రీలు, వైద్యుల సూచనతో మాత్రమే తీసుకోవాలి.






# 'కాంతార' రిషబ్.. అలా చేయడం అస్సలు కరెక్ట్ కాదేమో!




కన్నడ నటుడు రిషబ్ శెట్టి.. ఇప్పుడు కాంతార చాప్టర్ 1 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. బ్లాక్ బస్టర్ హిట్ కాంతార మూవీకి ప్రీక్వెల్ గా రాబోతున్న ఆ మూవీ.. మరికొద్ది రోజుల్లో రిలీజ్ కానుంది. దీంతో మేకర్స్ ప్రమోషన్స్ లో స్పీడ్ అంచారు. సినిమాపై మరింత బజ్ క్రియేట్ చేసేందుకు ట్రై చేస్తున్నారు. రీసెంట్ గా ట్రైలర్ రిలీజ్ చేసిన మేకర్స్.. నిన్న రాత్రి హైదరాబాద్ లో ప్రీ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించిన విషయం తెలిసిందే. టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్ గా రాగా.. రిషబ్ శెట్టి సహా పలువురు అటెండ్ అయ్యారు. అయితే ఇప్పుడు ఈవెంట్ తర్వాత రిషబ్ శెట్టిపై టాలీవుడ్ మూవీ లవర్స్ ఫైర్ అవుతున్నారు. ఎందుకంటే.. ఆయన నిన్న వేదికపై ప్రసంగించే సమయంలో తెలుగులో మాట్లాడలేదు రిషబ్. కేవలం కన్నడలోనే ప్రసంగించారు. టాలీవుడ్ లో స్పెషల్ ఫ్యాన్ బేస్ ఉన్న రిషబ్ శెట్టి.. ప్రాంతీయ భాషలో మాట్లాడటానికి ఎటువంటి ప్రయత్నం చేయకపోవడంతో మండిపడుతున్నారు. ఇది అస్సలు కరెక్ట్ కాదని హితవు పలుకుతున్నారు. దీంతో రిషబ్ శెట్టి.. తెలుగును గౌరవించలేదని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. కన్నడ, తెలుగు భాషలు ఒకేలా అనిపిస్తాయి కనుక.. కొన్ని తెలుగు పదాలు స్పీచ్ లో ఉపయోగించినట్లు అనిపించింది. కానీ ఆయన మొత్తం కన్నడలోనే మాట్లాడారు. దీంతో తెలుగు వచ్చినా.. కూడా ఆయన కన్నడలో మాట్లాడారని విమర్శిస్తున్నారు. కాగా, రిషబ్ శెట్టికి తెలుగులో మంచి మార్కెట్ లో ఉన్న విషయం తెలిసిందే. కాంతార ఫస్ట్ పార్ట్ కూడా హిట్ అవ్వడంతో.. ప్రీక్వెల్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. కచ్చితంగా మూవీ అలరిస్తుందని అంతా ఎక్స్పెక్ట్ చేస్తున్నారు. థియేటర్స్ కు వెళ్లి సినిమా చూసేందుకు సిద్ధమవుతున్నారు. తీరా ఇప్పుడు ప్రసంగం విషయంలో వ్యతిరేకత వస్తోంది. ఇక కాంతార ప్రీక్వెల్ విషయానికొస్తే.. రిషబ్ శెట్టి నటిస్తూనే స్వీయ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ హోంబలే ఫిల్మ్స్ బ్యానర్ పై కిరగందూర్ నిర్మిస్తున్నారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటిస్తున్నారు. మరి అక్టోబర్ 2వ తేదీన రిలీజ్ కానున్న కాంతార ప్రీక్వెల్.. తెలుగులో ఎలాంటి రిజల్ట్ అందుకుంటుందో వేచి చూడాలి.

# అలలతో ఆడుకుంటూ బీచ్ లో ఎంజాయ్ చేస్తున్న సంయుక్త!

ప్రస్తుత కాలంలో హీరోయిన్లు బిజీ షెడ్యూల్స్ కారణంగా అటు ఫ్యామిలీకి కూడా సమయాన్ని కేటాయించలేకపోతున్నారు మరి కొంతమంది అలా టైం దొరికితే చాలు ఇలా వెకేషన్స్ కి వెళ్ళిపోయి ఎంజాయ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.. ముఖ్యంగా ఫ్యామిలీతో లేదా స్నేహితులతో లేదా తమకు బాగా కావలసిన వాళ్లతో వెకేషన్స్ కి వెళ్లి స్ట్రెస్ ను తగ్గించుకుంటున్న విషయం తెలిసిందే. ఇంకొంతమంది ఒంటరిగానే తమకు నచ్చిన ప్రదేశానికి వెళ్ళిపోతూ అక్కడ ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా సంయుక్త మేనన్ కూడా వెకేషన్ కి వెళ్ళినట్టు తెలుస్తోంది. అక్కడ అలలతో ఆడుకుంటూ బీచ్ లో ఎంజాయ్ చేస్తూ ఆ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. ఇక అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా విశాఖపట్నంకి వెకేషన్ కి వెళ్ళిన ఈమె అక్కడ బీచ్ లో సముద్రపు అలలను ఆస్వాదిస్తున్న క్షణాలను ఫోటోల రూపంలో బంధించి అభిమానులతో పంచుకుంది. ఇక్కడ బికినీ, డిజైనర్ దుస్తులను ఎంచుకోకుండా డెనిమ్ ప్యాంట్ తో కూడిన బేసిక్ గ్రే షర్టును ధరించి.. తడి ఇసుక మీద తడిసిన దుస్తులతో కూర్చొని రిలాక్స్ గా ఉల్లాసంగా.. ఉత్సాహంగా కనిపిస్తూ అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ దుస్తుల్లో తనకంటూ ఒక ప్రత్యేక ఆకర్షణను క్రియేట్ చేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ప్రశాంతమైన బీచ్ మోడ్ కి భిన్నంగా తన ఆటలతో కేరింతలు కొడుతూ అలలతో ఆడుకుంటూ కనిపించింది. ఇకపోతే సింపుల్ లుక్ కూడా అందరికీ చాలా కొత్తగా అనిపిస్తుంది అనేలా తన సింపుల్ మేకోవర్తో అందరినీ ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. మొత్తానికైతే అలల తాకిడికి చిన్నపిల్ల అయిపోయి చూసే చూపరులను కూడా ఆకట్టుకుంది సంయుక్త మేనన్ . ప్రస్తుతం సంయుక్త కి సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఇక సంయుక్త మీనన్ సినిమాల విషయానికి వస్తే.. బాలకృష్ణ హీరోగా నటిస్తున్న అఖండ



2 తాండవం సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. కొరటాల శివ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం షూటింగ్ ఇప్పటికే దాదాపు పూర్తయిన విషయం తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ఈ సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. అలాగే పూరీ జగన్నాథ్, విజయ్ సేతుపతి కాంబినేషన్లో వస్తున్న ' స్లమ్ డాగ్ ' అనే మూవీలో కూడా ఈమె నటిస్తున్నట్లు సమాచారం. ఇక త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా వెలువడనుంది.రానా దగ్గుబాటి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కాంబినేషన్ లో వచ్చిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఇందులో తన నటనతో అందరినీ ఆకట్టుకుంది. ఆ తర్వాత ధనుష్ హీరోగా వచ్చిన బైలింగ్వల్ మూవీ సార్ మూవీలో కూడా హీరోయిన్గా నటించి ఆకట్టుకుంది సంయుక్త మీనన్. ఇక ఇటీవల వచ్చిన విరూపాక్షా సినిమాతో అద్భుతమైన నటన కనబరిచి ఆకట్టుకున్న ఈమె మరో రెండు చిత్రాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏది ఏమైనా సంయుక్త ఇప్పుడు అందరిలో అంచనాలు పెంచేసిందని చెప్పవచ్చు.

# రష్మిక ఎప్పుడూ జిమ్‌లోనే ఉంటావా?

: నేషనల్ క్రష్ రష్మిక మందన కెరీర్ పరంగా చాలా బిజీగా ఉంది. పుష్ప 2 సినిమా భారీ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, యానిమల్, ఛావా సినిమాలతో బాలీవుడ్‌లో రష్మిక మందన్న మరింత బిజీ అయింది. ఈ ఏడాదిలో రష్మిక సక్సెస్ రేటు బాగుంది, అంతే కాకుండా ఆమె సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకుంటున్నాయి. సల్మాన్ ఖాన్‌తో వచ్చిన సికిందర్ మినహా మిగిలిన అన్ని సినిమాలు మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఛావా సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా ఈ ఏడాది టాప్ సినిమాల జాబితాలో నిలిచిన విషయం తెల్సిందే. ఇక కుబేర సినిమా సైతం భారీ




వసూళ్లు సాధించడం ద్వారా మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. వచ్చే నెలలో మరో సినిమాతో రష్మిక మందన్న రాబోతున్న విషయం తెల్సిందే. రష్మిక సినిమాల జోరు చూస్తూ ఉంటే ఆమె ఫ్యాన్స్ సైతం షాక్ అవుతున్నారు. కఠిన వర్కౌట్స్ చేస్తున్న రష్మిక మందన్న సాధారణంగా టాప్ స్టార్ హీరోయిన్స్ ఏడాదిలో రెండు మూడు సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావడం గొప్ప విషయం. కానీ రష్మిక ఈ ఏడాదిలో ఇప్పటికే మూడు సినిమాలతో వచ్చింది. మరో సినిమాను వచ్చే నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతుంది. థామా టైటిల్‌తో రూపొందిన ఆ సినిమాలో రష్మిక మందన్న పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని అంటున్నారు. బాలీవుడ్‌లో మరింతగా ఆధరణ పెరగడానికి ఆ సినిమా పని చేస్తుందని అంటున్నారు. మొత్తానికి రష్మిక సినిమాలతో ఇంత బిజీగా ఉన్నప్పటికీ ఎప్పుడూ ఆమె తన ఫిజిక్ విషయంలో అశ్రద్ధ కనబర్చరు అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోషల్ మీడియాలో ఆమె వర్కౌట్ వీడియోలు, ఫోటోలు చూసి చాలా మంది అవాక్కయ్యారు. ఈసారి హీరోయిన్ కృతి సనన్ వంతు వచ్చింది. ఆమె తాజాగా షేర్ చేసిన వీడియో వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో కృతి సనన్ కృతి సనన్ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసిన వీడియో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఆ వీడియోలో రష్మిక జిమ్‌లో వర్కౌట్‌లు చేస్తుంది. రష్మిక నువ్వు ఎప్పుడు చూసినా జిమ్‌లోనే ఉంటున్నావు. నువ్వు జిమ్‌లోనే జీవిస్తున్నావా అంటూ ప్రశ్నించింది. అప్పుడు రష్మిక నవ్వుతూ నువ్వు వచ్చే సమయంలో నేను ఉంటున్నాను, నేను ఎక్కువగా ఏమీ చేయడం లేదు అంటూ నవ్వేసింది. నువ్వు చాలా కష్టపడుతున్నావు అంటూ మరోసారి కృతి సనన్ వీడియోలో అనడం చూడవచ్చు. రష్మిక తన ఫిజిక్ కోసం, అందం కోసం రోజులో గంటల తరబడి వర్కౌట్‌లు చేస్తూ ఉంది. అందుకు ఆమె చాలా ఎఫర్ట్ పెడుతుంది అని కృతి సనన్ వీడియో చూస్తే అర్థం అవుతుంది. ఈ మధ్య కాలంలో హీరోయిన్స్ తమను తాను ఎక్కువ కాలం ఇండస్ట్రీలో ఉంచుకోవడం కోసం గంటల తరబడి జిమ్‌లో ఉంచాల్సి వస్తున్న విషయం తెల్సిందే. అయితే రష్మిక అంతకు మించి జిమ్‌లో కష్టపడుతోంది. ది గర్ల్ ఫ్రెండ్ సినిమా విడుదల కోసం సన్నగా నాజూకుగా ఉండే రష్మికకు ఎందుకు జిమ్, వర్కౌట్స్ అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తూ ఉంటారు. కేవలం ఫిజికల్ ఫిట్ నెస్ కోసం మాత్రమే కాకుండా తాను చేయబోతున్న యాక్షన్ సినిమాల కోసం, యాక్షన్ సన్నివేశాల కోసం కూడా రష్మిక కష్టపడుతుందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. రష్మిక ముందు ముందు లేడీ బాండ్ సినిమాలు, స్పై థ్రిల్లర్స్ చేయాలని కోరుకుంటున్న అభిమానులు చాలా మంది ఉన్నారు. వారి కోసం అయిన రష్మిక అలాంటి సినిమాలు చేస్తుందేమో చూడాలి. తెలుగులో ప్రస్తుతానికి సినిమాలు ఏమీ లేవు. కానీ అల్లు అర్జున్, అట్లీ కాంబోలో రూపొందుతున్న సినిమాలో ఈమె నటించబోతుందనే వార్తలు వస్తున్నాయి.



# చూపుతో మొదలైన ప్రేమ.. శశివదనే ట్రైలర్ చూశారా?

టాలీవుడ్ యంగ్ హీరో రక్షిత్ అట్లూరి.. లండన్ బాబులు, పలాస వంటి సినిమాలతో మంచి క్రేజ్ సంపాదించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు క్యూట్ విలేజ్ లవ్ స్టోరీ మూవీ శశివదనేతో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సాయి మోహన్ ఉబ్బాన దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాలో కోమలి ప్రసాద్ హీరోయిన్ గా నటిస్తున్నారు. గోదావరి బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతున్న ఆ సినిమాను గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్‌వీఎస్ స్టూడియోస్ బ్యానర్లపై అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోశాల నిర్మిస్తున్నారు. రఘు కుంచె, శ్రీమాన్, దీపక్ ప్రిన్స్, ప్రవీణ్ యండమూరి, మహేష్, బాబీ కీలక పాత్రలు పోషించగా.. అనుదీప్ దేవ్ మ్యూజిక్ అందించారు. అక్టోబర్ 10న సినిమా విడుదల కానుండగా, ఇప్పటికే మూవీ నుంచి రిలీజ్ అయిన సాంగ్స్ మంచి రెస్పాన్స్ అందుకున్నాయి. కొద్ది రోజుల క్రితం మేకర్స్ విడుదల చేసిన టీజర్.. అందరినీ ఆకట్టుకుంది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ను రిలీజ్ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో శశివదనే ట్రైలర్ అందరినీ మెప్పిస్తూ దూసుకుపోతోంది. పచ్చని అందాలు, పడవ ప్రయాణం, పల్లెటూరి ప్రజలు వంటి సీన్స్ తో ట్రైలర్ స్టార్ట్ అయింది. 'ప్రేమ ఆ చూపుతో మొదలైంది. కాలం బొమ్మలా ఆగిపోయింది. ఆమెతో పాటే నా మనసు కూడా మాయమైంది' అంటూ హీరో చెబుతున్న డైలాగ్ తో ముందుకు సాగింది. ఆ తర్వాత ప్రేమించిన అమ్మాయి కోసం హీరో తన ఊరు వదిలి పట్నానికి వస్తాడు. ఆ తర్వాత హీరోహీరోయిన్ల లవ్ స్టోరీతోపాటు తండ్రీ కొడుకుల మధ్య ప్రమోషన్, పట్నంలో హీరో ఇబ్బందులను కళ్లకు కట్టినట్లు చూపించారు మేకర్స్. 2000 కాలంలో గోదారి నేపథ్యంలో ఫస్ట్ యాక్షన్ అండ్ లవ్ డ్రామాగా సినిమా రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ప్రేమ కోసం యుద్ధమంటూ.. ఓ దృశ్యకావ్యంగా మూవీని రూపొందిస్తున్నారని సమాచారం. ట్రైలర్ అదిరిపోయిందని నెటిజన్లు ఇప్పుడు కామెంట్లు పెడుతున్నారు. 'ప్రేమ నా నుంచి ఎప్పటికీ దూరం కాదు కదా రాఘవ', 'నన్ను వాళ్ళు వీళ్ళు కాదు. నేను కూడా దూరం చేయలేను' అంటూ హీరోహీరోయిన్ల డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. విజువల్స్ తో పాటు ప్రొడక్షన్ వాల్యూస్ చాలా రిచ్ గా ఉన్నాయి. అనుదీప్ దేవ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగా సెట్ అయింది. ప్యూర్ లవ్ స్టోరీని అందరినీ ఆకట్టుకునేలా డైరెక్టర్ రాసుకున్నట్లు తెలుస్తోంది. మరి సినిమా ఎలాంటి హిట్ అవుతుందో వేచి చూడాలి.



# ఆటో డ్రైవర్ మృతి కేసు

## భార్య హత్యచేయించినట్లుగా గుర్తింపు

## వివరాలు వెల్లడించిన ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు,సెప్టెంబర్30: గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం పేరేచర్ల పలకలూరు గ్రామ శివారులో ఆటో డ్రైవర్ అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. భర్త గోవిందరాజును ప్రియుడితో కలిసి భార్య హత్య చేయించినట్టు దర్యాప్తులో తేలింది.కేసు వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం మీడియాకు తెలిపారు. పలకలూరు గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ గోవింద రాజులు (40)కు, లక్ష్మి అనే మహిళతో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. భర్తతో గొడవపడి ఆరేళ్లుగా లక్ష్మి విడిగా ఉంటోంది. కొంతకాలంగా వెంకటేశ్వర్లుతో ఆమెకు వివాహేతర సంబంధం నడుస్తోంది. ఈ క్రమంలో ఈ నెల 18న సాయంత్రం ఇంటి నుంచి బయటికి వెళ్లిన గోవింద రాజులు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అతని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేడి కొండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. వివాహేతర సంబంధమే హత్యకు కారణమని పోలీసులు గుర్తించారు. ఆస్తి కోసం ప్రియుడితో కలిసి భార్య లక్ష్మి.. గోవిందరాజును హత్య చేయించించినట్లు నిర్ధరించారు. అనంతరం హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసినట్లు చెప్పారు. గోవిందరాజుకు మద్యం తాగించి వెంకటేశ్వర్లు, ఖాసిం సైదా హత్య చేశారని ఎస్పీ తెలిపారు నిందితులు ఉపయోగించిన ఆటో ద్వారా ముగ్గురిని పట్టుకున్నామని వివరించారు.

# చిన్న కంట్రాక్టర్లకు దసరా కానుక

## 5లక్షల వరకు చెల్లింపులకు ఆర్థిక శాఖ నిర్ణయం

అమరావతి,సెప్టెంబర్30:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ దసరా పండుగ వేళ చిన్న కాంట్రాక్టర్లకు శుభవార్త చెప్పింది. దీంతో 2014-19 మధ్య పనులు చేసి సుదీర్ఘ కాలంగా బిల్లుల కోసం వేచిచూస్తున్న చిన్న కాంట్రాక్టర్లకు భారీ ఊరట లభించనుంది. వీరికి చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించాలని నిర్ణయించారు. రూ.5 లక్షల మేర పనులు చేసిన అన్ని బిల్లులు చెల్లించాలని ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. అలాగే.. 2019 నుంచి నేటి వరకు చేపట్టిన వాటిలో రూ.5 కోట్ల మేర బిల్లుల చెల్లింపులు కూడా చేస్తున్నట్లు ప్రకటించింది. ఆర్థిక శాఖ నిర్ణయంతో దాదాపు రూ.400 కోట్ల మేర చిన్న కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూరనుంది.ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి ఇప్పటి వరకు పలు దఫాలుగా నాటి పెండింగ్ బిల్లుల చెల్లింపులను చేసుకుంటూ వచ్చింది. అయితే.. దసరా పండుగ సందర్భంగా బిల్లుల చెల్లింపుల ప్రక్రియ భారీగా చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒకటి, రెండు రోజుల్లో చిన్న కాంట్రాక్టర్ల అకౌంట్లలోకి బిల్లుల సొమ్ము జమ కానున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో చిన్న కాంట్రాక్టర్లు.. సీఎం చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువు తీరిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జగన్ ప్రభుత్వం హిందూ సంప్రదాయాన్ని భ్రష్టు పట్టించింది: మంత్రి ఆనం



నెల్లూరు, సెప్టెంబరు30 : హిందూ ధర్మానికి, ఆచార కార్యక్రమాలకి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఉద్ఘాటించారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో హిందూ సంప్రదాయాన్ని భ్రష్టు పట్టించిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హిందూ ధర్మ హామీలని 98 శాతం పూర్తి చేసిందని స్పష్టం చేశారు. ఇవాళ(మంగళవారం) నెల్లూరులో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మీడియాతో మాట్లాడారు.వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా కూటమి ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. ఈ ఉత్సవాలను పెనుగొండలో నిర్వహిస్తున్నామని చెప్పుకొచ్చారు. ధూప దీప నైవేద్యాలు నిర్వహించేందుకు ఏపీలోని 5600 ఆలయాలకి రూ.10వేలు విడుదల చేస్తున్నామని ప్రకటించారు. వేద విద్యార్థులకి నెలకు రూ.3వేల చొప్పున ఆరు వందల మందికి భృతి అందిస్తున్నామని స్పష్టం చేశారు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి.అర్చకులకి రూ.15 వేల చొప్పున కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఉద్ఘాటించారు. ఆలయాల్లో నాయీబ్రాహ్మణులకి ట్రస్టు బోర్డు మెంబర్లుగా అవకాశం కల్పించామని గుర్తుచేశారు. ఆలయాల్లో పనిచేసే నాయీబ్రాహ్మణులకి రూ.25 వేల భృతి కల్పిస్తున్నామని తెలిపారు. దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కోసం స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డీజీపీలతో కూటమి ప్రభుత్వం కమిటీ వేసిందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

## జాతీయ క్రీడా అవార్డుల దరఖాస్తుకు క్రీడాశాఖ ఆహ్వానం

న్యూఢిల్లీ: ఖేల్ రత్నా, అర్జున అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ ప్రకటన జారీ చేసింది. అక్టోబర్ 28వ తేదీలోగా ఆ దరఖాస్తులను అందజేయాలని ప్రభుత్వం కోరింది. ప్రతి ఏడాది క్రీడా అవార్డులను రాష్ట్రపతి అందజేస్తారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ వేడుక జరుగుతుంది. క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆటగాళ్లకు ఖేల్ రత్నా, అర్జున అవార్డులను అందజేస్తారు. అయితే ఈ ఏడాది ఏ రోజున ఈ వేడుకను నిర్వహిస్తారన్న విషయాన్ని మాత్రం ఇంకా క్రీడాశాఖ వెల్లడించలేదుఅర్హులైన క్రీడాకారులు, కోచ్‌లు,సంస్థలు దరఖాస్తు చేసుకోవాలని మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ శాఖ కోరింది.

# కృష్ణా రిటైనింగ్ వాల్ పక్కన ఊట

## నీరు చేరి మునిగిపోతున్న ఇళ్లు

## శాశ్వత పరిష్కాం చూపాలన్న సిపిఎం

విజయవాడ,సెప్టెంబర్30: కృష్ణా నది తీవ్ర వరద ప్రవాహంతో రిటైనింగ్ వాల్ పక్కన ఉన్న ఊట వల్ల వరద నీరు చేరి ఇండ్లు మునిగిపోతున్నాయని, ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబూరావు డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణా పరీవాహక ప్రాంతాలైన రామలింగేశ్వర నగర్, తారక రామానగర్, కృష్ణలంక, రణధీవే నగర్ లలో సిపిఎం నేతలు పర్యటించారు. వరదనీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిహెచ్ బాబూరావు మీడియాతో మాట్లాడుతూ .. సుదీర్ఘ ప్రజా పోరాటాల కృషితో సాధించుకున్న రిటైనింగ్ వాల్ వరద ప్రవాహం నుండి అనేక వేల ఇండ్లను కాపాడుతున్నదని హర్షాన్ని వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, ఇళ్ళు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కృష్ణా కరకట్ట ప్రజలు వరద ముంపుకు గురికాకుండా ఉండేందుకు కృష్ణా నదిపై రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేసి ఇక్కడి ప్రజలు, సిపిఎం సుదీర్ఘకాలం పోరాడి రిటైనింగ్ వాల్‌ను సాధించుకున్నారని గుర్తు చేశారు. రిటైనింగ్ వాల్ వలన కృష్ణా నదికి రెండు మూడు పర్యాయాలు వరద వచ్చినా ఇళ్ళు వ ు ు న గ ్ క ్ ు ం డా అడ్డుకోగలిగిందన్నారు. కానీ రిటైనింగ్ వాల్ పక్కన కృష్ణా నది ఊట రూపంలో ఇళ్ళను ముంచుతూ నీరు చేరుతుందని తెలిపారు. దాదాపు ఒక వరస ఇండ్లు ఈ వరద నీటితో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రిటైనింగ్ వాల్ పక్కన ఊట ఏర్పడకుండా, వరద నీట ఇండ్లు మునగకుండా ప్రభుత్వం, కార్పొరేషన్, ఇరిగేషన్ శాఖలు శాశ్వత పరిష్కారం చూపాలని బాబూరావు డిమాండ్ చేశారు.

# పెట్టుబడుల లక్ష్యంగా ఫ్రాన్స్‌కు గొట్టిపాటి

## ట్రూ అప్ ఛార్జీలతో విద్యుత్ ఛార్జీల బాదుడు

## గత జగన్ ప్రభుత్వంపై గొట్టిపాటి విమర్శలు

అమరావతి,సెప్టెంబర్30:రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ నేతృత్వంలోని అధికారుల బృందం మంగళవారం నుంచి ఫ్రాన్స్‌లో పర్యటించనుంది. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ సదస్సుకు పారిశ్రామిక వేత్తలను ఈ బృందం ఆహ్వానించనుంది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ.. దేశ చరిత్రలో తొలిసారి విద్యుత్ చార్జీలు ట్రూ డౌన్ చేసిన ఘనత చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానిది అని కొనియాడారు. విద్యుత్ సంస్కరణలకు నాంది పలికి తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్యుత్ అందించే పక్రియకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే అని తెలిపారు. ప్రతీ ఏటా 5 శాతం మేర పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి తగ్గట్టుగా ఉత్పత్తిపైనా దృష్టి సారిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.అనైతిక విధానాలతో వ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రజలపై జగన్ 18వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. జగన్ పాపాలను ఈనాటికీ భరిస్తూనే చార్జీలు తగ్గించి ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. జగన్ పీపీఏ రద్దు చేయటం వల్ల ఉత్పత్తి అయిన విద్యుత్‌ను వాడుకోలేకపోయామని... అంతర్జాతీయ సమాజంలో తలదించుకోవటంతో రూ.9వేల కోట్లు పెనాల్టీ కట్టాల్సి వచ్చిందనని వెల్లడించారు. జగన్ దెబ్బకు పారిపోయిన పెట్టుబడిదారుల్లో తిరిగి నమ్మకం పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నామని చెప్పుకొచ్చారు. రానున్న రోజుల్లో మరింతగా విద్యుత్ చార్జీలు తగ్గిస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళికలు లేకుండా షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లతో ప్రజలపై భారం మోపిందని వ్యాఖ్యానించారు. 17 శాతం ఉన్న షార్ట్ టర్మ్ పవర్ కొనుగోళ్లను కూటమి ప్రభుత్వం 6.8 శాతానికి తెచ్చిందన్నారు. స్వాపింగ్ విధానం ద్వారా పంజాబ్, హర్యానా రాష్ట్రాలతో విద్యుత్ ఇచ్చి పుచ్చుకునే దిశగా పని చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఏఐ, ఐటీ పరిజ్ఞానం ద్వారా వాతావరణ పరిస్థితులు అధ్యయనం చేస్తూ విద్యుత్ డిమాండ్ అంచనా వేయగలుగుతున్నామని మంత్రి తెలిపారు. బ్యాటరీ స్టోరేజీ విధానంతో పాటు, స్వాపింగ్ విధానం, పీఎస్పీ, రెన్యూవల్ ఎనర్జీ, వంటి వినూత్న విధానాలతో ప్రజలకు నాణ్యమైన విద్యుత్ తక్కువ ఖర్చుకే ఇస్తామన్నారు. విద్యుత్ రంగంపై చంద్రబాబుకు ఉన్న అపార అనుభవంతో ప్రజలకు ఆదాయం సమకూరుస్తున్నారని అన్నారు.

# వైఎస్ షర్మిల వ్యాఖ్యలు దురదృష్టకరం

## హిందూమతాన్నికించపరిచేలా మాట్లాడడం దారుణం

## మండిపడ్డ దేవాదాయ శాఖ మంత్రి ఆనం విమర్శలు

నెల్లూరు,సెప్టెంబర్30: గడిచిన ఐదేళ్లలో దేవాదాయశాఖ ఎక్కడ ఉందో అర్థం కాలేదని.. భగవంతుడికి భద్రత లేకుండా పాలన సాగిందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు బాగోలేవని... మతాన్ని తప్పుపట్టే విధంగా ప్రకటన చేయడం దురదృష్టకరం, బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇద్దరు బిడ్డలు హిందూమతాన్ని విమర్శించడం బాధాకరమన్నారు. హిందూ మతాన్ని కించపరిచేలా రాష్ట్రంలో జగన్ పాలన సాగిందని వ్యాఖ్యలు చేశారు. హిందూధర్మాన్ని సనాతన ఆచారాలు మరిచిపోయారన్నారు. ఆలయాలకు బదులుగా టాయిలెట్లు కట్టమంటూ కించపరిచే విధంగా మాట్లాడటానికి సిగ్గుగా లేదా అంటూ ÷ర్ అయ్యారు. 1000 ఆలయాలు కట్టిస్తామని తాము చెబితే, షర్మిల టాయిలెట్లు కట్టమని మాట్లాడటం హిందువులని కించపరిచడమే అని అన్నారు. 'మీ భావం అర్థంకావడం లేదు. సుపరిపాలనలో అన్ని కులాలను గౌరవిస్తాం అని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్వేదిలో రథం కాల్చివేశారని.. నాయుడుపేటలో ఆంజనేయస్వామి విగ్రహాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు. అనేక దుర్మార్గాలు చేశారని... సనాతన ధర్మాన్ని మంట కలిపారని విమర్శించారు. ప్రస్తుతం అందరూ పవిత్రంగా ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. దేవాదాయ శాఖ పరిరక్షణ కోసం కంకణం కట్టుకుని పని చేస్తున్నామన్నారు. విజయవాడ దుర్గా ఆలయంలో దేదీప్యంగా పూజలు జరుగుతున్నాయని.. భక్తులకు వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. అందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. వేదాన్ని రక్షించుకోవాలని, నేర్చుకున్న వారికి వేతనం ఇస్తున్నామని తెలిపారు. పాలకవర్గం, అధికారులు.. ఆగమ పండితుల ఆదేశాల మేరకే పని చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పూజలు లేని ఆలయాలను దూపదీప నైవేద్యం పథకం కింద పరిరక్షిస్తున్నామని తెలిపారు. భగవన్ నామస్మరణ కోసం ఆలయాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాదాయశాఖను ప్రక్షాళన చేస్తున్నామని... 476 ఆలయాలకు పాలకవర్గం ఏర్పాటు చేశామని మంత్రి వెల్లడించారు. రూ.20 కోట్లు ఆదాయం ఉన్న ఆలయాలు ఎనిమిది ఉన్నాయని.. పాలకవర్గం నియామకానికి ఉత్తర్వులు ఇచ్చామన్నారు.

# సార్.. రక్షించండంటూ నిజాం వేడుకోలు

విదేశాలకు వెళ్లితే.. అధిక మొత్తంలో నగదు సంపాదించవచ్చు. దీంతో కుటుంబంలో సమస్యలు తీరిపోతాయని చాలా మంది భావిస్తారు. ఆ క్రమంలో దేశం కానీ దేశం వెళ్లి తీవ్ర కష్టాల పాలవుతారు. అంతేకాకుండా.. విదేశాలకు వెళ్లేందుకు భారీగా అప్పులు సైతం చేస్తారు. అలా విదేశాలకు వెళ్లి అక్కడ పని చేస్తూ.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు. తాజాగా అలాంటి పరిస్థితినే సౌదీలో అనంతపురానికి చెందిన నిజాం అనే వ్యక్తి అనుభవిస్తున్నాడు.




ఆ క్రమంలో తన యజమాని చిత్రహింసలు పెడుతున్నాడని.. తనను ఎలాగైనా కాపాడాలంటూ ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్‌లను అతడు వేడుకున్నారు.ఈ మేరకు ఒక వీడియో సందేశం ద్వారా తన ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడికి కిడ్నీ సమస్య ఉత్పన్నమైందని చెప్పారు. అతడికి చికిత్స కోసం ర. 12 లక్షలు అవసరమవుతాయని వైద్యులు చెప్పారన్నారు. దీంతో సౌదీకి రెండు నెలల క్రితం ఉపాధి కోసం వెళ్లినట్లు తెలిపారు. అక్కడ తన యజమాని తనతో పని చేయించుకొని నగదు ఇవ్వడం లేదని వాపోయారు. అంతేకాకుండా.. అతడు తనను నిత్యం చిత్రహింసలు పెడుతున్నారంటూ వీడియోలో నిజాం కన్నీటి పర్యంతమయ్యారు. తనను తిరిగి స్వదేశానికి తీసుకొచ్చేలా చూడాలంటూ ప్రభుత్వాన్ని అతడు వేడుకున్నాడు. అందుకు సంబంధించిన నిజాం వీడియో మీడియా, సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.


# రక్తం దానం చేయండి-ప్రాణదాతలు కండి

## -నేడు జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

మనిషి రక్తం అమూల్యమైనది. ఎందుకంటే రక్తానికి ప్రత్యామ్నాయం లేదు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం దొరక్క దేశంలో చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లే. ఈ రక్తంలో గ్రూపులు ఉన్నాయి గానీ.. రక్తానికి ప్రాంతాలు లేవు, కులమత భేదాలు లేవు. సమైక్య భావనను ఈ రక్తం పూర్తిస్థాయిలో చూపిస్తుంది. ఎవరెక్కడివారైనా.. గ్రూపు సరిపోతే చాలు, భేషుగ్గా ఆ రక్తం ఎక్కించుకోవచ్చు.మన దేశంలో నాలుగు కోట్ల యూనిట్ల రక్తం అవసరం కాగా.. కేవలం 40 లక్షల యూనిట్లే అందుబాటులో ఉంది. మిగతా దేశాలతో చూస్తే మన దేశంలో స్వచ్ఛందంగా రక్తం దానం చేసేవారి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడున్న పరిస్థితిలో దేశంలో డిమాండుకు తగినంత రక్తం అందుబాటులో లేదు. ఇక మన రాష్ట్రం విషయానికొస్తే... రాష్ట్ర జనాభాలో ఒక్క శాతం మంది సంవత్సరానికి ఒకసారి రక్తం దానం చేసినా రక్తం కొరత తీరుతందంటున్నారు వైద్యులు.మన దేశంలో జాతీయ స్వచ్ఛంద రక్త దాన దినోత్సవం 1975 నుంచి ప్రారంభమైంది. అయితే రక్తదానంపై ప్రజలకు సరైన అవగాహన కల్పిస్తే... ఆశించిన స్థాయిలో దాతలు ముందుకొస్తారని వైద్యులు అంటున్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం ను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపుకుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ పద్ధతి ప్రారంభమయింది. ఈ రోజున ప్రత్యేకంగా రక్తదానంపై కొన్ని కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు రక్తదానం యొక్క ఆవశ్యకత గురించి తెలియచేస్తూ వారు రక్తదానం చేసేలా వారిలో చైతన్యాన్ని కలిగిస్తారు.

# అబ్దుల్లాపూర్‌మెట్‌లో రూ. 6 కోట్ల విలువ చేసే గంజాయి స్వాధీనం




హైదరాబాద్ : నగర శివార్లలోని అబ్దుల్లాపూర్‌మెట్‌లో భారీగా గంజాయి పట్టుబడింది. అబ్దుల్లాపూర్‌మెట్‌లో వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 11 క్వింటాళ్ల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గంజాయి విలువ రూ. 6 కోట్లు ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయిని తరలిస్తున్న డీసీఎంను సీజ్ చేశారు. నిందితులను అరెస్టు చేసి విచారిస్తున్నట్లు సమాచారం.అయితే ఈ గంజాయిని సిమెంట్ సంచుల్లో నింపి.. తరలిస్తున్నట్లు తేలింది. ఎవరికి అనుమానం రాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ చర్యకు పాల్పడినట్లు సమాచారం. అయితే గంజాయి వెహికల్‌కు ముందుగా ఓ వాహనం వెళ్లి.. చెక్ పాయింట్ల వద్ద పోలీసులు ఉన్నారా..? లేరా..? అనే విషయాన్ని గ్రహించి, సమాచారాన్ని చేరవేస్తూ.. ఒడిశా నుంచి అబ్దుల్లాపూర్‌మెట్ వరకు చేరుకున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అబ్దుల్లాపూర్‌మెట్‌లో పోలీసులకు అడ్డంగా దొరికిపోయింది గంజాయి బ్యాచ్.

# ప్రతి 5 రోజులకు ఒక కొత్త బిలియనీర్

ముంబై సెప్టెంబర్ 30, (న్యూస్ పల్స్)భారతదేశంలో గత కొన్నేళ్లుగా ఆర్థికాభివృద్ధి వేగంగా జరుగుతోంది. కొత్త పరిశ్రమలు, చాలా పెద్ద కంపెనీలు భారతదేశానికి వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కోటీశ్వరులు, బిలియనీర్ల సంఖ్య కూడా అదే రీతిగా పెరుగుతోంది. సంపదలో భారతదేశంలో కొత్త రికార్డులు సృష్టిస్తోంది. దేశంలో ప్రతి 30 నిమిషాలకు ఒక కొత్త కోటీశ్వరుల కుటుంబం తయారవుతోంది. బిలియనీర్ల విషయానికి వస్తే, కొత్త నివేదిక ప్రకారం ప్రతి 5 రోజులకు భారతదేశంలో ఒక కొత్త బిలియనీర్ పుట్టుకొస్తున్నాడు. ప్రతి 5 రోజులకు ఒక బిలియనీర్ పుడుతున్నప్పుడు, ఈ విషయంలో భారత్ ప్రపంచంలో ఏ స్థానంలో ఉందో ఇక్కడ తెలుసుకుందాం .మెర్సిడేస్ బెంజ్ 2025 ప్రకారం, భారతదేశంలో కోటీశ్వరులు వేగంగా పెరుగుతున్నారు. 2021లో దేశంలో 4.58 లక్షల కోటీశ్వరుల కుటుంబాలు ఉండగా, 2025 నాటికి ఈ సంఖ్య 8.71 లక్షలకు చేరింది. అంటే కేవలం 4 సంవత్సరాలలో దాదాపు 90 శాతం వృద్ధి నమోదైంది. ఈ నివేదికలో మొత్తం ఆస్తి రూ.8.5 కోట్లు లేదా అంతకంటే ఎక్కువ ఉన్న కుటుంబాన్ని కోటీశ్వరులుగా పేర్కొన్నారు. ప్రకారం, ఇప్పుడు ప్రపంచంలో బిలియనీర్ల సంఖ్యలో భారతదేశం మూడవ స్థానానికి చేరుకుంది. చైనా, అమెరికా తర్వాత, భారతదేశం అత్యధిక బిలియనీర్లు కలిగిన దేశంగా నిలిచింది. భారతదేశంలో ప్రతి 5 రోజులకు ఒక కొత్త బిలియనీర్ పుట్టుకొస్తున్నాడు. ఇది ఆర్థిక వృద్ధి, స్టార్టప్‌ల విజయం, స్టాక్ మార్కెట్ వృద్ధితో పాటు సాంకేతిక రంగం అద్భుత ఫలితాల ప్రభావం అని అభిప్రాయపడింది.

# హాస్టల్ డైలీవేజ్ ఔట్‌సోర్స్ వర్కర్ల భిక్షాటన

ఇల్లెందు, సెప్టెంబర్ 30 : ఇల్లెందు ప్రభుత్వ పాఠశాల ముందు గిరిజన ఆశ్రమ పాఠశాల డైలీ వేజ్ వర్కర్ల నిరవధిక సమ్మె 19వ రోజు కొనసాగింది. ఇందులో భాగంగా హాస్టల్ కార్మికులు మంగళవారం మోకాళ్లపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ తీరును నిరసిస్తూ స్థానిక మెయిన్ రోడ్డుపై హాస్టల్ డైలీ వేజ్ ఔట్ సోర్సింగ్ కార్మికులు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి మాట్లాడుతూ.. కార్మికులు అర్ధాకలితో అలుమటిస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలని, లేనిపక్షంలో సమ్మె మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ, పాయం ముత్తయ్య, నాగేశ్వరరావు, స్వామి, మంగ, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, రామకళా, రాజు, పద్మ, జయ, స్వరూప, అంజమ్మ, నాగులు, ఎర్రమ్మ, ధనలక్ష్మి, బాలమ్మ పాల్గొన్నారు.



# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో హిందూపురం ఎంపీ.



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకునేందుకు హిందూపురం ఎంపీ పార్థసారథి వచ్చారు. ఆయనకు శ్రీ మఠం అధికారులు అనంతపురానిక్, వ్యాసరాజస్వామి స్వాగతం పలికారు. ఆయన ముందుగా గ్రామదేవత మంచాలమ్మ దేవిని దర్శించుకుని మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆయన వెంట హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున స్వామి రంగస్వామి ఉన్నారు.


# శ్రీ మంచాలమ్మ దేవికి పీఠాధిపతి అభిషేకాలు



మంత్రాలయం(విజయసారథి):మంత్రాలయం గ్రామదేవత శ్రీ మంచాలమ్మ దేవికి దుర్గాష్టమి పురస్కరించుకొని శ్రీ మఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థ స్వామిజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అందులో భాగంగానే అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు, అరటి పండ్లు, తేనే, పాలు, పెరుగు, ద్రవ్యాలతో పంచామృత అభిషేకాలు నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. గురు సార్వభౌమ పాఠశాల విద్యార్థులు దుర్గా సూక్తులు పఠించారు. అనంతరం వివిధ రకాల పూలు వెండి కవచాలు పట్టు చీరలు సమర్పించారు. మహిషాసుర మర్దిని గా అమ్మవారిని అలంకరించారు. రాత్రి అమ్మవారిని దేవాలయం నుండి రాఘవేంద్ర కూడలి వరకు ఊరేగించారు. అనంతరం మాంచాలమ్మ దేవికి తెప్పోత్సవం నిర్వహించారు. ఉంజల్ మంటపంలో వివిధ రకాల హోమాలు నిర్వహించారు.

# 50,000 మించి నగదు తీసుకెళుతున్నారా ఇది మీకే

నిజామాబాద్(విజయసారథి):తెలంగాణ లో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, పోలీస్,ఎక్సైజ్ అధికారులు తనిఖీలు ప్రారంభించారు. ఎన్నికల సంఘం నిబంధన మేరకు ఒక వ్యక్తి 50 వేల రూపాయలకు మించి తీసుకువెళ్తే సరైన పత్రాలు చూపించాలి. లేదంటే నగదును సీజ్ చేస్తారు. తనిఖీల సమయంలో సరైన పత్రాలు చూపించకపోతే తర్వాత అయినా డబ్బుకు సంబంధించిన పత్రాలను సమర్పించినట్లయితే డబ్బులు తిరిగి ఇస్తారు, ఎన్నికల కమిషన్ సంబంధించిన నియమాలు అందరూ పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.



# శ్రీ జోగుళాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు(విజయసారథి):దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున అలంపూర్ క్షేత్రంలో వెలసిన శ్రీ జోగులాంబా సమేత బాలబ్రహ్మేశ్వర స్వామి, అమ్మవార్లకు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పట్టువస్త్రాలను సమర్పించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అమ్మవారిని,స్వామివారిని దర్శించుకుని పట్టువస్త్రాలను సమర్పించారు. తొలుత బాలబ్రహ్మేశ్వర స్వామి వారికి అభిషేకం చేశారు.ఈ సందర్భంగా అధికారులు కలెక్టర్ కు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. పట్టువస్త్రాల సమర్పణ అనంతరం వేద పండితులు వేదాశీర్వచనం తో తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జోగులాంబ అమ్మవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రతి ఏటా పట్టు వస్త్రాలు సమర్పించే ఆనవాయితీని పాటిస్తూ, జోగుళాంబా సమేత శ్రీబాలబ్రహ్మేశ్వర స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించడం జరిగిందన్నారు. దసరా శరన్నవరాత్రుల సందర్భంగా జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు.స్వామి, అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.కలెక్టర్ వెంట దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బి.సుధాకర్ రెడ్డి, అలంపూర్ జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో పోరాడుదాం

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ




న్యూస్ నందికొట్కూరు సెప్టెంబర్ 30:-మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో పోరాడాలని ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కే.అరుణ్ కుమార్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి వై.నరసింహులు పిలుపునిచ్చారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ 153 వ ఆవిర్భావ దినోత్సవం,షాహిద్ భగత్ సింగ్ 118 వ జయంతి ని పురస్కరించుకొని సి.పి.ఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్,సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి వై నరసింహులు మాట్లాడుతూ... నేడు దేశంలో ఆర్ఎస్ఎస్ మనువాద కార్పొరేట్ పాసిజానికి వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే సామాజిక స్ఫూర్తితో షాహిద్ భగత్ సింగ్ విప్లవ పోరాటల వారసత్వాన్ని మేలవించుకొని పాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో ఎటువంటి సాంకేతిక అభివృద్ధి లేని అత్యంత వెనుకబడ్డ కాలంలో 153 సంవత్సరాల క్రితం కులవ్యక్షతకు వ్యతిరేకంగా , సాంఘిక సమానత్వం కోసం జ్యోతిరావు పూలే సత్యశోధక్ సమాజ్ స్థాపించారన్నారు. సమానత్వానికి చదువు ముఖ్యమని,దళితులకు వెనుకబడిన వర్గాలకు ముఖ్యంగా మహిళలకు చదువును నేర్పించడంలో బ్రాహ్మణ భావాజాలం నుండి అనేక అవాంతరాలను ఎదుర్కొని ఎందరినో విద్యావంతులుగా తీర్చిదిద్దారని తెలిపారు.నేడు ఫాసిస్టు పాలకులు మనువాదాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో దళితులపై దాడులు జరుగుతున్నాయి అని ఆరోపించారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం లో దళితులపై దాడులు తీవ్రంగా జరిగిన ఆయన స్పందించకపోవడం ఫాసిస్టు పాలనకు నిదర్శనమని ఆరోపించారు. మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు తీవ్రతరం చేసి పోరాడాలన్నారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మజీర్ మియ్య,ఫ్రూట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తిక్కయ్య,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు శివ,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దేవన్న,హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి ఏర్పాట్లను పరిశీలన

## మున్సిపల్ ఛైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి,టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్




నందికొట్కూరు సెప్టెంబర్ 30:-విజయదశమి పర్వదినం సందర్భంగా నందికొట్కూరు పట్టణంలోని ఆత్మ కూరు రోడ్లో ఉన్న జమ్మి చెట్టు వద్ద మంగళవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శమీ వృక్ష దర్శనానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మరియు పట్టణ ఎస్సై చంద్రశేఖర్ లు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూపట్టణ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతూ,ధర్మంపై అధర్మంపై విజయాన్ని సూచించే ఈ పర్వదినం ప్రతి ఇంటికి ఆనందం,ఐశ్వర్యం చేకూర్చాలని ఆకాంక్షించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ పట్టణ ప్రజలు విజయదశమిని ప్రశాంతమైన వాతావరణం జరుపుకోవాలని విజయదశమి విజయవంతంగా పూర్తి చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని శ్రీకాంత్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగివున్న ఆటోను ఢీకొన్న లారీ

## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

కర్నూలు,సెప్టెంబర్30: పత్తికొండలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆగి ఉన్న ఆటోను లారీ ఢకొట్టడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రుల్ని అత్యవసర చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుగ్గలి మండలం ముకెల గ్రామానికి చెందిన భూమిక (26), నితిక (5) తల్లీకూతుళు .. వారిద్దరూ శిరీష (30)తో కలిసి పండుగ సరుకుల కోసం పత్తికొండకు వచ్చారు. పండుగ, సరుకులు తీసుకుని తమ గ్రామమైన ముక్కెళ్ల గ్రామానికి వెళ్లడానికి ఆటోలో బయలుదేరారు. అయితే మార్గం మధ్యలో బియ్యం లోడుతో వెళ్తున్న లారీ బ్రేకులు ఫెయిలై ఆటోను ఢకొ?ట్టింది.

# రోడ్డు ప్రమాద ఘటనపైగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి టీజీ భరత్



కర్నూలు(విజయసారథి):కర్నూలు జిల్లా పత్తికొండలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం తనను ఎంతో బాధ కలిగించిందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యులను ఆదేశించారు.

# దసరా పండగ సందర్భంగా చీరల పంపిణీ



.నిజామాబాద్(విజయసారథి):నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థల అదినంలో నిర్వహిస్తున్న శాఖా గ్రంథాలయ, గ్రామీణ గ్రంథాలయలలో నిర్వహిస్తున్న మహిళలకు నిజామాబాద్ జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి బతుకమ్మ, విజయదశమి, చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సిబ్బంది. డిప్యూటీ లైబ్రరీయన్ ఏ. రాజిరెడ్డి. జిల్లా గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టు కర్నూలు హక్కు. మీసాల సుమలత




కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 30 1937 శ్రీబాగ్ ఒడంబడిక, 2014 శివరామకృష్ణన్ కమిటీ నివేదిక, 29 జి. ఎన్.రావు కమిటీ కర్నూలుకు హైకోర్టు ఇవ్వాలన్నదే ప్రధాన సారాంశమని నివేదికలు చెబుతూ ఉన్నాయని రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. ఈరోజు కర్నూల్ నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రోజా మహిళ ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు మొదటి రాజధాని కర్నూలు ఉండగా, కర్నూల్ నుంచి హైదరాబాదుకు రాజధానిని తరలించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తో రాజధానిని అమరావతికి తీసుకెళ్లారని తెలిపారు.1937, 2014,2019 నివేదికల ప్రకారం హైకోర్టు కర్నూల్ హక్కు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోజా మహిళ ఐక్య సంఘం సభ్యులు శేషమ్మ, నారాయణమ్మ, కర్రెమ్మ, చిట్టెమ్మ, లలితమ్మ, రాముడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ వెంకన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కుటుంబం



నందికొట్కూరు సెప్టెంబర్ 30:-విజయదశమి శరన్నవరాత్రుల సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కుటుంబ సమేత తిరుమల శ్రీ వెంకన్నను మంగళవారం దర్శించుకుని శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులను వేద పండితుల ద్వారా స్వీకరించారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT UTTEJITHA PRINTERS, H.No.801, BUDHAWARPETA, KURNOO 518001,A.P, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com